దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న "వార్తాప్రభ" స్టేట్ చీఫ్ బ్యూరో యేమినేని వెంకట రమణ కి హార్దిక శుభాకాంక్షలు..

- డెస్క్/సిబ్బంది వార్తా ప్రభ, విజయవాడ - హైదరాబాద్

విజయవాడ VIJAYAWADA	సంపుటి : 24 Vol.No : 24	సంచిక : 335 Issue No : 335	ది. 22-3-2026 Date : 22-3-2026	ఆదివారం Sunday	పేజీలు : 8 Pages : 8	వెల : రూ.1/- Rs.1/-

శ్రీవారి పవిత్రతను కాపాడడమే ప్రథమ లక్ష్యం

- భక్తుల మనోభావాలను గుర్తెరిగి వ్యవహరించాలి
- టెక్నాలజీ వినియోగించి తక్కువ సమయంలో ఎక్కువ మందికి దర్శనాలు కల్పించాలి
- లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో రాజీ పడకండి
- పేదల సేవ... భగవంతుని సేవ....ప్రాణదానం కార్యక్రమాన్ని విస్తత పరచండి
- టీటీడీ ద్వారా 5 వేల దేవాలయాల నిర్మాణం జరగాలి
- టీటీడీ ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం చంద్రబాబు



తిరుమల,మార్చి 21 (వార్తాప్రభ) : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సేవలందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం తిరుమలలో టీటీడీ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. భక్తుల విశ్వాసాన్ని చూరగొనేలా, సాంకేతికతను జోడించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక టీటీడీ ద్వారా పేదలకు అందిస్తున్న సేవలకు చెందిన వివిధ కార్యక్రమాలపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఇక టీటీడీ చేపట్టే ధర్మ ప్రచారంలో భాగంగా పెద్ద ఎత్తున ఆలయాల నిర్మాణాలపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

ఆధునిక ల్యాబ్ ఏర్పాటుతో కల్తీకి చెక్.. ప్రసాదాల తయారీలో వాడే నెయ్యి, ఇతర ముడి పదార్థాల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఉండకూడదని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. తాను స్వయంగా భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాలని అధికారులను ఆదేశించారు. ఇక క్యూలైన్లలో సామాన్య భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగించాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో రద్దీని క్రమబద్ధీకరించి, వేచి ఉండే సమయాన్ని తగ్గించి, సామాన్య భక్తుడికి సులభంగా స్వామివారి దర్శనం కల్పించాలన్నారు. టీటీడీ అనుబంధ వైద్య సంస్థలైన SVIMS, BIRRD, SPCHCలలో అందుతున్న వైద్య సేవలపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. చికిత్స పొందే అరుదైన కేసుల కోసం టీటీడీ బడ్జెట్‌లో నెలకు మరో రూ. 1 కోటి నిధులను ప్రాణదానం ట్రస్ట్ ద్వారా సమకూర్చుతున్నామని టీటీడీ ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

భక్తులకు అన్నప్రసాద విస్తరణ - శ్రీవారి సేవకుల సేవల వినియోగం.. టీటీడీ సహా దాని పరిధిలోని 57 దేవాలయాల్లో అన్న ప్రసాదం జరుగుతోందని, మరో 4 దేవాలయాల్లో త్వరలోనే అన్నదానాన్ని ప్రారంభించోతున్నామని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఎన్టీఆర్ హయాంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభమైందని... దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. టీటీడీ దేవాలయాల్లోనే కాకుండా... రాష్ట్రంలోని వివిధ ప్రముఖ దేవస్థానాల్లో కూడా అన్న ప్రసాద వితరణ జరిగేలా చూస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 17.12 లక్షల మంది సేవకులు తమ సేవలను అందించారని, సాధారణ రోజుల్లో 3000 మంది, రద్దీ రోజుల్లో 4000 మంది వరకు సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని అధికారులు చెప్పారు.

శ్రీవారి పాదసన్నిధిలో సీఎం చంద్రబాబు కుటుంబం

- అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళమిచ్చిన సీఎం కుటుంబం
- ప్రతీ ఏడాది మనవడు దేవాన్ష్ పుట్టిన రోజున ఒక రోజు అన్నప్రసాదానికి విరాళం
- సామాన్య భక్తునిలా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచే శ్రీవారి దర్శనం చేసుకున్న సీఎం చంద్రబాబు
- వెంగమాంబ అన్నదాన కాంప్లెక్సులో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించిన సీఎం కుటుంబ సభ్యులు
- భద్రతను పక్కన పెట్టి భక్తుల వద్దకు నేరుగా వెళ్లిన సీఎం చంద్రబాబు
- తిరుమలలో సౌకర్యాలపై భక్తులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- లడ్డూలో నాణ్యత మెరుగైందని సీఎం చంద్రబాబుకు చెప్పిన భక్తులు

తిరుమల,మార్చి 21 (వార్తాప్రభ) : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలుచుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం ఒక రోజు అన్నదానానికి అయ్యే ఖర్చు రూ. 44 లక్షలను అన్నదాన ట్రస్టు కు విరాళంగా అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు.

అన్న ప్రసాదం అందిస్తూ... భక్తుల సౌకర్యాలపై ఆరా తీస్తూ... శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం.. హోటళ్లకు ఇవ్వండి : రాష్ట్రాలకు కేంద్రం లేఖ.

న్యూఢిల్లీ,మార్చి 21 (వార్తాప్రభ) : వాణిజ్య సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య సిలిండర్లను అదనంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించడానికి చర్యలు చేపట్టిన కేంద్రం, ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ చర్యతో ఓవరాల్ కేటాయింపులు 50 శాతానికి చేరుకున్నట్టయింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ రాశారు. వాణిజ్య సిలిండర్లకు సంబంధించి హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీ ఆహార కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. ఆహార కేంద్రాలకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టర్ అయిన వాణిజ్య సంస్థలతో పాటు పీఎన్‌జీ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ అదనపు కేటాయింపులు వర్తిస్తాయని తెలిపింది. వలస కూలీలకు 5 కిలోల సిలిండర్లు అందజేయాలని, వాటిని సరఫరా చేస్తామని సూచించింది. ఎల్లుండి నుంచి సిలిండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్రం తెలిపింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని ఆదేశించింది.

విశాఖ తీరాన అంతర్జాతీయ స్థాయి ఆతిథ్యం

- హయత్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి కందుల దుర్గేష్,శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు
- రూ. 250 కోట్ల పెట్టుబడితో 3 ఎకరాల విస్తీర్ణంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం.. రెండేళ్లలో పూర్తికి చర్యలు

విశాఖపట్నం,మార్చి 21 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ పటంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో విశాఖపట్నంలోని సాగర్ నగర్-ఎండాడ సమీపంలో (సన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక) పీవీఆర్ గ్రూప్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'హయత్' ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ఫలితంగా కుదిరిన ఎంవోయూలు నేడు కార్యరూపం దాల్చుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. దాదాపు రూ. 250 కోట్ల భారీ పెట్టుబడితో 3 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హోటల్ నిర్మితమవుతోందని, రెండేళ్ల కాలపరిమితిలో ఇది అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం 'గ్లోబల్ సిటీ'గా ఎదుగుతున్న తరుణంలో, ఈ నూతన హోటల్ పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలవనుందని పేర్కొన్నారు. వరుణ్ గ్రూప్, రాడిసన్ బ్లూ వంటి అగ్రశ్రేణి హోటళ్ల సరసన పీవీఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో రానున్న ఈ హయత్ హోటల్ ప్రపంచ స్థాయి విలాసవంతమైన వసతులను కల్పిస్తుందని వెల్లడించారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ సమావేశాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు , సదస్సులు నిర్వహించుకోవడానికి అత్యున్నత సాంకేతికతతో కూడిన కాన్ఫరెన్స్ హాళ్లు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయన్నారు. విశాఖకు వచ్చే జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి అభిరుచులకు తగ్గట్టుగా లోకల్ మరియు గ్లోబల్ వంటకాలతో కూడిన ఫైన్ డైనింగ్ అనుభూతిని ఈ హోటల్ అందించనుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఆతిథ్య రంగంలో భారీగా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి లభించనుందని స్పష్టం చేశారు.విశాఖకు స్టార్ హోటళ్ల రాక వల్ల నగర ముఖచిత్రాన్ని మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, హోటల్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, హయత్ హోటల్ ఛైర్మన్ ఆర్. వి. స్వామి, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, అసోసియేషన్ ప్రతినిధులు, టూరిజం ఆర్.డి. కల్యాణి, డీవీఎం జగదీష్, డీటీవో మాధవి, మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ పట్టం..

- రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతుకు ఉత్తర్వులు
- మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు విలువైన చేయూత
- గౌరవ సీఎం నిత్యనూతనం-వినూత్నం నినాదానికి అనుగుణంగా అడుగులు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మార్చి 21 (వార్తాప్రభ) : స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047, వికసిత్ భారత్ సాకారం దిశగా చేస్తున్న వినూత్న ప్రయత్నాల్లో భాగంగా ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి లో జిల్లా యంత్రాంగంఏర్పాటు చేసిన రూరల్ ఇన్నొవేషన్స్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ (RISE- రైజ్) కేంద్రానికి నీతి ఆయోగ్ పట్టంకట్టిందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు చేపడుతున్న కార్యక్రమాలకు రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతుకు ఆమోదం తెలుపుతూ తాజాగా ఉత్తర్వులిచ్చినట్లు వెల్లడించారు. రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ ఆర్థిక మద్దతుపై కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి శనివారం కలెక్టరేట్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు గౌరవ సీఎం ఆకాంక్ష అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తికి అనుగుణంగా అడుగులు వేసి వినూత్నంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రూపొందించిన ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రైజ్ కేంద్రం ప్రణాళికపై నీతి ఆయోగ్‌కు సవివర నివేదిక పంపగా పరిశీలించి ఆర్థిక మద్దతుకు ప్రత్యేక కమిటీ ఆమోదం తెలిపినట్లు వివరించారు. ఈ నిధులు ఇబ్రహీంపట్నం బ్లాకులో ఏఐ ఆధారిత నైపుణ్య సర్వే, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మద్దతు మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు పెద్ద చేయూత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

ఏఐ సహా విభిన్న అంశాల్లో శిక్షణ: గౌరవ ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్న "నిత్య నూతనం -- వినూత్నం" నినాదానికి అనుగుణంగా మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలను అమలు చేస్తామని, మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైజ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, ఐడియా డెస్క్, స్కిల్లింగ్ డెస్క్, ప్లేస్‌మెంట్ డెస్క్, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని రకాల సేవలు ఒకేచోట అందేలా రైజ్ కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రంలో ఇప్పటికే వెయ్యిమందికి పైగా మహిళలకు ఏఐ, స్పోకెన్ ఇంగ్లిష్, పేపర్ క్రాఫ్ట్, కార్ డ్రైవింగ్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్ ఫిక్సింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ), ఏ2 ఫీ వంటి వాటిపై వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను, రైజ్ కార్యాచరణను సద్వినియోగం చేసుకొని 300 కుటుంబాలకు పైగా ఇప్పటికే వివిధ యూనిట్లు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదిగారన్నారు. రైజ్ కేంద్రంలో విభిన్న అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని.. ప్రతివారం వివిధ అంశాల్లో వర్క్‌షాప్‌లు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు మహిళలను క్షేత్ర పర్యటనలకు కూడా తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఆలీప్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఆర్‌టీఐహెచ్ తదితరాలతో కూడా చేతులు కలిపామన్నారు. రైజ్ కేంద్రంలో ప్రతినెలా ఎన్‌టీఆర్ వికాస ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజా విజయానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి, స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సెర్ప్ అధికారులు, మీడియా ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైజ్‌ను సద్వినియోగం చేసుకోవాలనుకునే ఔత్సాహికులు 70753 85588 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము - గణపవరం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 07/2026 **తేది. 20-03-2026**

ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం, గణపవరం గ్రామ పంచాయితీ యందు కాంట్రాక్టు లేబర్ సప్లై నిమిత్తం, అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లై దారుని నుండి 2026-2027 ఆర్థిక సం॥నకు అనగా (ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు) ఈ దిగువ షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.28-03-2026 మధ్యాహ్నం గం॥12.00 ని॥లకు షీల్డ్ టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని మరియు వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత టెండర్లు రుసుము చెల్లించి టెండర్‌లు దాఖలు చేయవలయును. టెండర్లు దారులు సమక్షములో అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షములో షీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు ఇతర వివరములకు పంచాయితీ కార్యాలయము పనిచేయువేళల యందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని పేరు	కాల పరిమితి	ధరావత్తు
1)	మంచినీటి సరఫరా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1)	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ. 2000/-
2)	వీధీ దిపములు నిర్వహణ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1)	01.04.2026 నుండి 31.03.2027 వరకు	రూ. 2000/-

గమనిక :-

1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతి నిధులు లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును
3. టెండర్ నిర్వహించుటకు మరియు రద్దు చేయటకు గ్రామ పంచాయితి కి అధికారం కలదు

సం/- శ్రీమతి తమ్మా సీతారావమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ -గణపవరం

సం/- శ్రీ పూసల శివరామ కృష్ణారావు
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయితీ - గణపవరం

శ్రీ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

అధ్యక్షులు అభ్యర్థి
కే. మల్లేష్ యాదవ్
తలుపుల్లో గుర్తుకే మన ఓటు
Ph: 9912294097

ప్రధాన కార్యదర్శి అభ్యర్థి
డి . వెంకటేష్
టివి గుర్తుకే మన ఓటు
Ph: 8978349654

కోశాధికారి అభ్యర్థి
పి . వీరేష్
నిచ్చెన గుర్తుకే మన ఓటు
Ph: 9182304398

1 తలుపులు గుర్తు



2 టీవీ గుర్తు

2 నిచ్చెన గుర్తు

పోలింగ్ తేదీ - 22-03-2026 పైన తెలిపిన గుర్తులపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని ప్రార్థిస్తున్నాము.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ,మార్చి 21 (వార్తాప్రభ) : శనివారం స్థానిక ఈద్గా మైదానంలో పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు రంజాన్ ఈదుల్ బి ఫితర్ నమాజ్ ను అత్యంత భక్తిశ్రద్ధలతో చెల్లించారు. ప్రభుత్వ విప్,శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు ప్రాంగణంలోని దర్గా షరీఫ్ లందు కూటమి నాయకులతో కలిసి సౌమ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పార్టీలకు అతీతంగా కూటమి నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. తెలుగుదేశం పార్టీ నేతలు ముస్లిం సోదరులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, గృహ న్యాయవాది, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు లీగల్ సెల్ షేక్ కరీముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఖాజా, పఠాన్ బుడేమియా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా

తిరువూరు,మార్చి 21 (వార్తాప్రభ) : తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఏపీ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ నిన్న ఒక ప్రయివేటు కార్యక్రమంలో యాదృచ్ఛికంగా వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ నేను కలుసుకున్నాం–శావల దేవదత్తానిని కావాలని ఒక నాయకుడు కొంతమందితో చెప్పి తప్పుడు ప్రచారం చేపిస్తున్నాడునేను ఒకటే ఛాలెంజ్ చేస్తున్న మీ నాయకుడు గెలిచిన దగ్గరనుంచి టిడిపి పార్టీ వారిని ఇబ్బంది పెడుతూ వైసిపి వారితో అంట కాకుతూ ఉంటున్నాడు. నేను చర్చకు సిద్ధం మీ పార్టీ నాయకుడు వైసిపి వారితో కలిసి చేస్తున్న ప్రతి విషయంపై పార్టీ కార్యాలయంలో నైనా, బహిరంగ ప్రదేశంలో అయినా చర్చకు నేను సిద్ధం ఆ చర్చకు మీ నాయకుని తీసుకొస్తారా మీరు,దమ్ముంటే చర్చకు మీ నాయకుడు వస్తాడా అంటూ సవాల్ విసిరిన శావల దేవదత్

ఘనంగా రంజాన్ పండుగ

అవనిగడ్డ,మార్చి 21 (వార్తాప్రభ) : నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు.శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకుని మసీదుల్లో ,ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.తమ శక్తి మేరకు పేదలకు సహాయం అందించారు. ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నేతలు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ అంకమ్మ తల్లి వెండి తాపడం కు 10 వేలు విరాళం

పెనుగంచిప్రోలు,మార్చి 21 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో వున్న శ్రీ అంకమ్మ తల్లి వెండితాపడం కు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగర వాస్తవ్యులు డాక్టర్ కొల్లి క్రాంతి కిషోర్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపమునకు పదివేల రూపాయలు ఆలయ ఏఈఓ జంగం శ్రీనివాస్ కు అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన, ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవతల తిరుణాలను తన ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించినటువంటి మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ని మరియు మార్కాపురం డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్ ని కలిసి ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ అధ్యక్షులు గుమ్మ గంగరాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్ ఉపాధ్యక్షులు బోడి గొర్ల గాలయ్య యాదవ్ ఆర్మీ పాముల పోలరాజు యాదవ్ రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్.

–మార్కాపురం,మార్చి 21 (వార్తాప్రభ) :

రామచంద్రపురంలో డిజిటల్ సేవల విప్లవానికి శ్రీకారం

–మీ సేవ /సిఎస్సి డిజిటల్ సేవలను ప్రారంభించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం,మార్చి 21 (వార్తాప్రభ) : రామచంద్రపురం పట్టణంలో డిజిటల్ సేవలు (మీసేవ / సి.ఎస్.సి) కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సాధికారికత లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను(డిజి –లక్ష్మి) పేరుతో ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సిటిజన్ సర్వీస్ సెంటర్ (సి.ఎస్.సి)లు గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించే ముఖ్య కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, విద్యాసంస్థల సేవలను ప్రజలకు చేరవేసే ఐటి ఆధారిత సేవా కేంద్రాలుగా ఇవి ఉపయోగ పడతాయని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు డిజిటల్, ఆర్థిక సేవలను అందించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడంలో సి.ఎస్.సి.లు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ సెంటర్ ద్వారా ప్రధానమంత్రి వెల్ఫేర్ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, జనన, మరణ ధృవపత్రాలు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు సేవలు, డ్రైవింగ్ లైసెన్స్, రైల్వే టికెట్లు, విమాన టికెట్లు, ఆరోగ్య సేవలు వంటి 256 రకాల సేవలను ఒకే చోట ప్రజలు పొందవచ్చని తెలిపారు. అలాగే ఆసక్తి ఉన్న మహిళలకు డిజిటల్ సేవలపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించడంతో పాటు, మహిళా సాధికారికతకు మెప్మా ద్వారా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసేలా పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఈ షాపు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకురాలు అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మీసేవ /సిఎస్సి నిర్వాహకురాలు రామిశెట్టి అనూష, గడి గోవిందు, కట్ట నాగేశ్వరరావు, చింతాకుల వీర ప్రకాష్, రెడ్డి సురేష్, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

కాన్సర్ చికిత్సలో జన్యు పరీక్షలు విప్లవాత్మక మార్పు - డాక్టర్ బొబ్బా రవి కిరణ్

విజయవాడ,మార్చి 21 (వార్తాప్రభ) :ఆధునిక వైద్య రంగంలో జన్యు పరీక్షలు కాన్సర్ నిర్ధారణ, నివారణ మరియు చికిత్సలో కీలకమైన మార్పులకు దారితీస్తున్నాయని ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ బొబ్బా రవి కిరణ్ పేర్కొన్నారు. విజయవాడలోని బెంజ్ సర్కిల్ సమీపంలో ఉన్న వాసవ్య నర్సింగ్ హోంలో శనివారం డాక్టర్ సమరం అధ్యక్షతన నిర్వహించిన ఆరోగ్య సదస్సులో ఆయన "కాన్సర్ చికిత్స, నివారణలో జన్యు పరీక్షల పాత్ర" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శరీరంలోని ప్రతి కణంలో ఉండే డి ఎన్ ఏ లో మార్పులు సంభవించినప్పుడు అవి కొన్నిసార్లు కాన్సర్‌కు దారితీస్తాయని వివరించారు. ఈ మార్పులను గుర్తించే ప్రక్రియనే జన్యు పరీక్షలు అని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా కాన్సర్ వచ్చే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధిని నియంత్రించవచ్చని చెప్పారు. ప్రత్యేకంగా కుటుంబంలో కాన్సర్ చరిత్ర ఉన్నవారు, తక్కువ వయస్సులో కాన్సర్ వచ్చిన వారు, ఒకే వ్యక్తికి పలు రకాల కాన్సర్లు వచ్చిన సందర్భాల్లో జన్యు పరీక్షలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. బ్రెస్ట్, ఓవరీ, ప్రోస్టేట్, కొలోన్ వంటి కాన్సర్ కేసులు కుటుంబంలో ఉంటే, ముందస్తుగా ప్రమాదాన్ని అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒకే విధమైన చికిత్స సరిపోదని, వ్యక్తిగత జన్యు నిర్మాణాన్ని ఆధారంగా తీసుకుని చికిత్స ప్రణాళిక చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందవచ్చని ఆయన వెల్లడించారు. అలాగే, జన్యు పరీక్షల ద్వారా ఏ ఔషధం వ్యక్తికి బాగా పనిచేస్తుందో ముందుగానే తెలుసుకోవచ్చని అన్నారు. కాన్సర్ అనేది భయపడాల్సిన వ్యాధి కాదని, సరైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటే పూర్తిగా నియంత్రించవచ్చని ఆయన స్పష్టం చేశారు. మామోగ్రఫీ, కాలనోస్కోపీ వంటి పరీక్షలు, ఆరోగ్యకర జీవనశైలి, అవసరమైతే ప్రివెంటివ్ సర్జరీ ద్వారా కాన్సర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని చెప్పారు. కాన్సర్‌పై అవగాహన పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్నవారి సందేహాలకు సమాధానాలు ఇస్తూ జన్యు పరీక్షలపై మరింత స్పష్టతనిచ్చారు.

రేషన్ బియ్యం అక్రమ తరలింపుదారులపై ఉక్కుపాదం

కాకినాడ,మార్చి 21 (వార్తాప్రభ) : స్థానిక కాకినాడ పోర్టులో 5 లారీలలో 140 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా జిల్లా పౌరసరఫరాలధికారి ఆర్. సత్యనారాయణరాజు తమ బృందంతో దాడులు జరిపారు. ఈ దాడులు సందర్భంగా - AP 16 TY 8798 లారీలో – 35 మెట్రిక్ టన్నులు (గోల్డెన్ ఆగ్రోస్, గాడాల) - AP 05TA 3987 లారీలో 30 మెట్రిక్ టన్నులు (గురుదత్త రైస్, రాజానగరం) - AP 05 TU 1890 లారీలో – 25 మెట్రిక్ టన్నులు (శ్రీ బాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్, జగ్గంపేట) - AP 13X 3246 – లారీలో 25 మెట్రిక్ టన్నులు (ఆగ్రోస్, విశాఖపట్నం) - AP 24 Y57 57 – లారీలో 25 మెట్రిక్ టన్నులు (శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్ మిల్, మోతుకూరు) మొత్తం 140 మెట్రిక్ టన్నుల బియ్యం అక్రమంగా కాకినాడ పోర్టు ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి అవుతుండగా సీజ్ చేయడం జరిగింది. జిల్లా పౌరసరఫరాధికారి సత్యనారాయణ రాజు తెలిపిన వివరాల ప్రకారం సదరు బియ్యం శాంపిల్స్ తీసుకొని పరీక్షించగా ఫోర్ట్ ఫైడ్ కెర్నల్స్ ఉన్నట్లుగా గుర్తించిన పిదప నిత్యవసర వస్తువులు చట్టం 1955 ప్రకారం నమోదు చేశారు. అక్రమంగా రవాణా చేయుచున్న మిల్లర్స్, ట్రేడర్స్, లారీ డ్రైవర్లు, యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోనున్నారు. సీజ్ చేయబడిన బియ్యం విలువ ?65 లక్షలు, లారీల విలువ ?60 లక్షలు, మొత్తం ?1.25 కోట్లు ఉంటుందన్నారు. జిల్లా పౌరసరఫరాధికారి తెలిపిన వివరాల ప్రకారం, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పోర్టులో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అక్రమంగా పీడీఎస్ బియ్యం కొన్న, అమ్మిన, రీసైకిలింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సదరు వ్యక్తులను రిమాండుకు పంపిస్తున్నట్లు సత్యనారాయణరాజు తెలిపారు.

99% హామీలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగనమోహన రెడ్డి

–వైసిపి జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్

విస్సన్నపేట,మార్చి 21 (వార్తాప్రభ) : ముఖ్యమంత్రిగా అపార అనుభవం లేకపోయిన ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల మధ్యన ఉంటూ అపార అనుభవం సాధించారని జిల్లా వైసిపి లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్ మీడియా సమావేశంలో తెలియజేశారు. నాడు నవరత్న పథకాలు ప్రకటించిన సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్లు వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పక్షవాత పీడితులు తదితరులకు ప్రతినెలా ఒకటవ తేదీన సూర్యోదయానికి ముందే గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో పింఛన్లు అందించడం జరిగింది అన్నారు. నాడు– నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరియు వైద్యశాలలను కార్పొరేట్ రంగానికి దీటుగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. రైతు సంక్షేమం కొరకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ఎరువులు విత్తనాలు తో పాటు గ్రామాలలోనే సంబంధిత శాఖ సిబ్బందిని వ్యవసాయ సంబంధిత సలహాలు ఇచ్చేందుకు అందుబాటులో ఉంచడం జరిగింది అని చెప్పారు. మండల వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి మండల కేంద్రంలో తాలూకాల పరిపాలన స్వస్తి చెప్పిన నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాగ మండల కేంద్రాల లో ప్రజలకు సేవలందిస్తున్న విధానాల తో పాటు గ్రామాలలోనే ప్రజలకు అన్ని సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన వైఎస్ జగన్మోహన రెడ్డి గాంధీజీ కళల కన్నా కామ స్వరాజ్యాన్ని అందించి చరిత్ర తిరగరాసారన్నారు. విద్యుత్ సరఫరా 24/7 అందుబాటులో ఉండేదని మహిళా సాధికారత కొరకు వారి భద్రత కొరకు దిశా యాప్ అందించడం మాత్రమే కాకుండా ఆర్థిక స్వాలంబనకు ప్రాముఖ్యత ఇస్తూ ఆసరా, కాపు నేస్తం, విద్యార్థిని విద్యార్థులకు అమ్మబడి, రైతు భరోసా, రైతులకు డ్వాక్రా మహిళలకు 0 వడ్డీ చెల్లింపులు, మత్స్యకార భరోసా మరియు విద్యుత్తు సబ్సిడీ వైయస్సార్ చేయూత,జగనన్న విద్యా కానుక,వైఎస్ఆర్ వాహన మిత్ర,వైఎస్ఆర్ నేతన్న నేస్తం, అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు, ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి బాలలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ జగనన్న గోరుముద్ద, రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్తు, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, పేదలకు ఇల్లు 45 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళకు వైయస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా దశలవారీగా 75 వేల రూపాయలు అందజేత, వైయస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి 50,000 పంట వేసే సమయానికి మే నెలలో 12,500 వీటితో పాటు పంట భీమా ప్రభుత్వమే చెల్లించటం అందరికీ తెలిసిందే అని అన్నారు., జలయజ్ఞం కార్యక్రమం ద్వారా ప్రాజెక్టులు పూర్తి చేయడం కార్యక్రమంలో భాగంగా పోలవరం, పూల సుబ్బయ్య వెలుగొండ తదితర ప్రాజెక్టుల పనులు వైద్యరంగంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణం లక్ష్యంగా ముందుకు వెళ్లడం షిప్పు ఆర్బర్ లు, ఎయిర్ పోర్టుల నిర్మాణం మౌనిక సదుపాయాల కల్పన గ్రామ గ్రామాన వెల్నెట్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు మరియు వైద్య సలహాలు ఉచిత మందులు ఆపరేషన్ల సైతం అందించిన ప్రభుత్వం వైసీపీ అని ఆయన తెలిపారు. దేశంలో వైసీపీ ప్రభుత్వ పాలన సమయం తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఏవైనా ప్రస్తుత ఎలక్షన్ జరిగే పశ్చిమ బెంగాల్ అయినా అవే బాటలో మేనిఫెస్టోలు లిఖిస్తున్నాయని జగనన్న నవరత్నాలు అయినా పశ్చిమ బెంగాల్ దీది మ్యానిఫెస్టోలో ప్రకటించిన పది వరాలైన నాటి జగన్మోహన రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా ఆనాడు ప్రపంచ స్థాయి లాజిస్టిక్ హబ్బులు పోర్టులు గ్లోబల్ ట్రెండ్ సెంటర్ల అభివృద్ధి ద్వారా పెట్టుబడులను ఆకర్షించటం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఐటి టెక్నిల్ ఎం ఎస్ ఎం ఇ రంగాలలో ప్రత్యేక ప్రోత్సాహాలను ఇవ్వటం ప్రతి రాజకీయ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచి ఉన్నాయన్నారు. గెలిచినా ఓడిన వైయస్ జగన్మోహన రెడ్డి వెంట అశేష జనవాహని ఎన్ని ఆంక్షలు పెట్టినా ఉంటూనే ఉండటం తెలిసిందేనన్నారు. మేనిఫెస్టో సింగిల్ పేజీలో ఇచ్చి దానినే భగవద్గీత కురాన్ బైబిల్ గా గౌరవించాలని చెప్పిన ముఖ్యమంత్రి ఒక వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన పథకాలు ఇచ్చిన వాటిని మాత్రమే కాకుండా వాగ్దానాలు చేయనివి కూడా కలిపి 99 శాతం పథకాల అందించిన వన్ అండ్ ఓన్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి మాత్రమే అని ఆయన తెలియజేశారు . ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఎవరి మేనిఫెస్టో అయినా జగన్ మార్క్ కనపడుతూనే ఉంటుందన్నారు.

పెడనలో ఈనెల 29 న ఉచిత నేత్ర వైద్య శిబిరం

పెడన,మార్చి 21 (వార్తాప్రభ) : డాక్టర్ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం జాస్తి సుబ్బారావు అండ్ పోలవరపు సత్యనారాయణ మెమోరియల్ నేత్ర వైద్య కేంద్రం గుడ్లవల్లేరు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) ఆధ్వర్యంలో పెడన ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ కెసిజిఎఫ్ పొట్టి శ్రీరాములు పెడన వారి సహకారంతో నిర్వహిస్తున్నట్టు ఆప్స్ వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరం నందు (పోతరాజు గుడి పక్కన) ఈనెల 29 న ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత నేత్ర శస్త్ర చికిత్స మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరము నందు విజయవాడ ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ కి చెందిన గుర్తింపు పొందిన డాక్టర్స్ వైద్య సిబ్బంది పాల్గొని సమగ్ర కంటి పరీక్షలు శుక్లానికి ఆధునిక శస్త్ర చికిత్స కార్నియల్ ఇన్ఫెక్షన్ గ్లూకోమా వైద్యం మధుమేహ సంబంధిత రెటినోపతి దృష్టి మాంద్యతా సేవలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు ఇవ్వబడును. సమగ్ర కంటి వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసినదిగా ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు

ఈనెల 25 నుండి ఏప్రిల్ 3 వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు



అమలాపురం,మార్చి 21 (వార్తాప్రభ) : పట్టణం లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను ఈ నెల 25 వ తేదీ నుండి ఏప్రిల్ 3 వ తేదీ వరకు జరుగుతాయని కంచిపల్లి సత్యనారాయణ (అబ్బులు) తెలిపారు. స్థానిక ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 25న స్వామి వారినిఅమ్మవార్లను పెళ్ళి వధువు, వరునిగా చేయడం, 27 న ఎదురు సన్నాహాశీ, ద్వాజరోహణ ఆకురార్పణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 28 ఉదయం స్వామి వారి కళ్యాణం, గ్రామోత్సవం వైభవం గా జరుగుతు ందని ఆయన తెలిపారు. 29న రథోత్సవం,తీర్థం, 30న పొన్న వాహన గ్రామోత్సవం, 31న సదాస్యం, తెప్పోత్సవం, అశ్వ గంధర్వ వాహన గ్రామోత్సవం, ఏప్రిల్ 1న హనుమంత వాహన గ్రామోత్సవం, 2 న చక్ర స్నానం,3న శ్రీ పుష్ప యాగంతో శ్రీ స్వామి కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్య నిర్వహణధికారి పేరపు వీర వెంకట సత్య కుమార్ వివరించారు.ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తలు దంగేటి విజయ గౌరి, కొమ్ముల ఆదిబాబు, డి. వెంకట సత్య జయలక్ష్మి, మట్టపర్తి గౌరీ పార్వతి, వి.మాణిక్యాంబ, ఏం. కళ్యాణి దుర్గ మాణిక్యాంబ, కె. అరుణ కుమారి, కె. వరప్రసాద్, పి. వి. ఆర్. మల్లిఖార్జున రావు, జి. లక్ష్మణ రావు,ఎస్స్ అఫిషియో మెంబర్ పి . బి.వి. ఏల్. ఎన్. ఆచార్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నమాజ్ లో పాల్గొన్న ముస్లిం సోదరులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన చెరుకూరి

జి.కొండూరు,మార్చి 21 (వార్తాప్రభ) : మండలంలోని కవులూరు గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించు కొని శనివారం నమాజ్ లో పాల్గొన్న ముస్లిం సోదరులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జి.మండల రైతు విభాగం అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాసరావు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ 300 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.రాబోయే రంజన్ రోజుల్లో మసీదు కు మైక్ సెట్ ఏర్పాటు చేస్తానని సరుకూరు శ్రీనివాసరావు ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు.దీంతో ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ శ్రీను, డా.బయ్యారపు రవి కిషోర్, షేక్.సర్దార్, గఫూర్, మౌలాలి, దస్తగిరి, రెహ్మాన్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత మహమ్మద్ అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ముస్లిం సోదరుల ప్రార్థనలు

శేరిలింగంపల్లి,మార్చి 21 (వార్తాప్రభ) : రంజాన్ పర్వదినం వేడుకలు శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మైనార్టీ సోదరులు ఘనంగా నిర్వహించారు. మియాపూర్ గ్రామం లోని ఈద్గా మైదాన్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ ప్రవచనాలు వినిపించారు. రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి మైనార్టీ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకున్నారు. ఉదయం నుంచే ఈద్గా మైదానాలు భక్తులతో కిక్కిరిపోయాయి. పోలీసులు ప్రార్థనలు జరిగే ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మియాపూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరై ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎలియాస్ షరీఫ్, మొహమ్మద్ షరీఫ్, సాబేర్ షరీఫ్ రెహాన్, వజీర్, రోషన్, హనీఫ్, సయ్యద్ దౌలత్, అమిన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ కల్యాణోత్సవాలకు అంకురార్పణ: ఘనంగా పందిరి రాట, పసుపు దంచే కార్యక్రమం

● మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో వేడుకలు ప్రారంభం. ● భక్తిశ్రద్ధలతో పందిరి రాట ధ్వజం, పసుపు దంచటం వంటి సంప్రదాయ క్రతువుల నిర్వహణ. ● అంగరంగ వైభవంగా సాగుతున్న శ్రీరామ నవమి ఉత్సవాల సందడి.

కుత్బుల్లాపూర్/బాచుపల్లి, మార్చి 21, (వార్తాప్రభ) : లోక కల్యాణ కారకుడైన శ్రీ సీతారామ చంద్రస్వామి వారి నవమి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయం ప్రకారం, ఈ సంవత్సరం కూడా మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవాలకు శనివారం శ్రీకారం చుట్టారు.

సంప్రదాయబద్ధంగా ఉత్సవాల ప్రారంభం ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు పందిరి రాట (ధ్వజం) వేయడం మరియు పసుపు దంచే కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్చారణలతో స్వామివారి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పసుపు దంచే క్రతువులో భాగస్వాములయ్యారు.

నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ ఈ సందర్భంగా విజయలక్ష్మి సుబ్బారావు మాట్లాడుతూ.. శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో నియోజకవర్గంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా భక్తులు, కాలనీ వాసులు మరియు విజయలక్ష్మి సుబ్బారావు మిత్ర బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంజనా చౌదరి ఆధ్వర్యంలో సృజన ఉగాది సంబరాలు 2026

శేరిలింగంపల్లి,మార్చి 21 (వార్తాప్రభ): మాదాపూర్ లోని శిల్పారామం లో అంజనా చౌదరి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు "సృజన ఉగాది సంబరాలు 2026" ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషులత విశ్వనాథ్ సంగీత గాత్ర కచేరి ఆకట్టుకుంది. మాధవి లత శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మూషిక వాహన, గురు బ్రహ్మ, గరుడ గమన, వీణ పుస్తక దారిని, నటేశ కౌతం, గణపతి స్తుతి తదితర అంశాలను శ్రీనిక, శరణ్య, అవంతి, సాయి స్నేహ, శ్రీనితలు ప్రదర్శించి మెప్పించారు.

"అనురాగ్" లో ఘనంగా ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవము

కాప్రా, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) నేడు యెల్లారెడ్డి గూడా లో కల అనురాగ్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల ఆధ్వర్యములో డౌన్ సిండ్రోమ్ డే సందర్భముగా గత మూడు రోజుల నుండి వివిధ కార్యక్రమములను నిర్వహించారు. ఈ సందర్భముగా డౌన్ సిండ్రోమ్ గురించి అవగాహన మరియు చైతన్యము కల్పించడానికి కాప్రా మరియు నెరేడ్ మెట్ పరిసర ప్రాంతములలో ప్లె కార్డు లను ప్రదర్శిస్తూ ర్యాలీ ని నిర్వహించి, కర పత్రాలను పంచిపెట్టారు. మరియు డౌన్ సిండ్రోమ్ పిల్లలకు పెయింటింగ్ మరియు కలరింగ్ నందు పోటీలను నిర్వహించారు. తేజ ఫౌండేషన్, ప్రతినిధి అయిన తేజ, ఈ సందర్భముగా అవేర్నెస్ కొరకు గోడ పత్రికను రిలీజ్ చేసారు. అవగాహనా కార్యక్రమములో భాగముగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ, బాయన్న, రవికాంత్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ రమేష్ మరియు నెరేడ్ మెట్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సంగిభావమును తెలిపారు. ఈ సందర్భముగా డౌన్ సిండ్రోమ్ యొక్కపిక్చర్ కల ప్రత్యేక కేక్ ను కట్ చేసి కార్యక్రమమును ప్రారంభించారు. డా. రామ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమమును ప్రతియేటా మార్చి 21 న జరుపుకొందురని తెలుపుతూ, ఈ సందర్భముగా కరోనా నందు కోల్పోయిన విద్యార్థులను స్మరించు కున్నారు. బిన్నంగా ఉండటం అంటే తక్కువ అని కాదని, అది ఒక కొత్త కోణంలో ప్రపంచాన్ని చూడడం అనియు, 21 వ జత క్రోమోజోములలో ఒక జత క్రోమోజోములు అదనంగా చేరడముతో ఇది సంభవించు చున్నదని తెలిపారు. మేనరికం వివాహములకు దూరంగా ఉండవలెనని పిలుపునిచ్చారు. ప్రభుత్వము అనేక పథకాల ద్వారా దివ్యాంగులకి సహాయము అందించు చున్నదని వాటిని సద్వినియోగం చేసికొనవలయు నని తెలిపారు. అందరి సహకారములతో ఈ సమస్యను నిర్మూలించవచ్చునని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా నిర్వహించిన ప్రత్యేక దృశ్య రూపకం మరియు ఫాన్సీ డ్రెస్ అందరిని ఆకట్టుకొన్నాయి. శ్రీమతి రమా గమిని వాయించిన కీ బోర్డు ప్రత్యేకముగా అందరిని ఆకర్షించింది. ఈ సందర్భముగా నిర్వహించిన వివిధ ఆట పోటీలు మరియు డ్రాయింగ్ లలో పాల్గొన్న డౌన్ సిండ్రోమ్ పిల్లలకు ప్రోత్సాహక బహుమతులను డా. రామ్ అంద చేసారు. ఈ కార్యక్రమమునకు హెచ్ బి యల్, సి యస్ ఆర్, ప్రతినిధి విజయలక్ష్మిని అనురాగ్ డైరెక్టర్ బిందు శాలువాతో సన్మానించారు. రమా గమిని ని జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, కేర్ టేకర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొన్న అందరికి కేక్ మరియు ప్రత్యేక భోజనములను ఏర్పాటు చేసారు.

రామగుండంలో రంజాన్ సందడి!!

● మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకలు ● సమాజంలో ఐక్యత, సౌహార్ధత పెంపొందాలి ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ క్యాంప్ కార్యాలయంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు 'రంజాన్ తోఫా' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వయంగా పేద ముస్లింలకు కానుకలను అందజేస్తూ వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... రంజాన్ పండుగ క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో మత సామరస్యం వెల్లివిరియాలని, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ముస్లిం కుటుంబాలన్నీ సుఖశాంతులతో పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని పండుగ వాతావరణాన్ని చాటారు. అందరిలో సౌహార్ధత మరింత బలపడాలని, ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

బొగ్గు గనుల వేలం ఆపాలి!!

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి) వేలం పాటలు లేకుండా సింగరేణి బొగ్గు గనులను నేరుగా సంస్థకే కేటాయించాలని, కార్మికుల హక్కులను కాపాడటంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయని టీఎన్టీయూసీ నేతలు మణిరామ్ సింగ్, ఏడుకొండలు డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.....126 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన సింగరేణి నేడు ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ కోరల్లో చిక్కుకుని ఉపాధిని కోల్పోతోందని, భూగర్భ గనుల స్థానంలో ఓపెన్ కాస్ట్‌లు రావడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రైవేటీకరణను వ్యతిరేకించిన జాతీయ సంఘాలు నేడు యాజమాన్యంతో చేతులు కలిపి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, వేలం ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనాలని చెప్పడం కార్మికులను వంచించడమేనని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు బ్లాకులను రక్షించుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపాలని, ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేర్చి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, లేనిపక్షంలో అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, రాజనర్సు, కొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మరణంలోనూ మమకారం!!

● ఇద్దరికి చూపునిచ్చిన యువకుడు ● అస్తమించినా ఆరిపోని వెలుగు ● మానవత్వం చాటిన గుడెల్లి కుటుంబ సభ్యులు

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖని తిరుమల నగర్‌కు చెందిన గుడెల్లి చంద్రశేఖర్ (41) అనే నిరుద్యోగ యువకుడు గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించగా, ఆయన కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో చేసిన నేత్రదానం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపింది. బీఎస్సీ ఎంఎల్టీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ విషాదం చోటుచేసుకోగా, ఆ దుఃఖంలోనూ సమాజం పట్ల బాధ్యతను చాటుతూ తల్లిదండ్రులు సుశీల, రాయమల్లు నేత్రదానానికి ముందుకు రావడం విశేషం. 53వ డివిజన్ కార్పొరేటర్ గట్ల రమేష్ చొరవతో, సదాశయ ఫౌండేషన్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ ప్రతినిధులు మృతుని నేత్రాలను సేకరించారు. చంద్రశేఖర్ నేత్రాలు ఈ లోకాన్ని ఇద్దరి రూపంలో సజీవంగా చూస్తాయని, మరణానంతరం ఆయన చేసిన ఈ మహోదానం ఎందరికో ఆదర్శప్రాయమని కార్పొరేటర్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన ప్రముఖులు, బాధిత కుటుంబాన్ని ఓదారుస్తూ వారి సేవాభావాన్ని అభినందించారు.

డ్రగ్స్, సైబర్ మోసాలపై ఉద్యోగులకు అవగాహన:సి ఐ గురువయ్య

శామీర్ పేట, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్‌గడి మలక్‌పేట్ గ్రామంలోని బ్లింకిట్ సంస్థలో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామని జినోమి వాలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గొపగాని గురువయ్య పేర్కొన్నారు . సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు .శుక్రవారం సుమారు 200 మంది ఉద్యోగులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ మోసాల నివారణ, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలు, వాటి నుంచి దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాలను దృశ్యాల ద్వారా తెలియజేశారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు జాగ్రత్తలు సూచించారు.

వార్తా ప్రభ హైదరాబాద్

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, శనివారంరంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ ముస్లింలు సోదర భావంతో రంజాన్ పండుగను జరుపుకున్నామని అన్నారు కాంగ్రెస్ నాయకులు పలివేల, ప్రభు,షమీం, గురజాల, కోటి తదితరులు పాల్గొన్నారు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ "రాగం"

శేరిలింగంపల్లి,మార్చి 21 (వార్తాప్రభ): రంజాన్ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి శాంతి, సోదరభావం, దానధర్మాల ప్రాముఖ్యతను చాటి చెబుతారని పేర్కొన్నారు. ఈద్గా కమిటీ సభ్యులు రాగం నాగేందర్ యాదవ్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు సయ్యద్ గఫర్, జాకేర్, అజామ్, ఇక్బాల్, గఫూర్, అషు,ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, మహమ్మద్, షకీల్, సత్తార్, ఖాదర్ ఖాన్, అజీజ్, ఇబ్రహీం, గఫర్, షైబాజ్, దావుడ్, తహెర్, ముక్రమ్, ఇర్ఫాన్, మోహమ్మద్ అజీమ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమేష్, దస్తగిర్, అజర్, ఖలీం, కిరణ్ యాదవ్, భరత్ గౌడ్, రేవంత్, రాజు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

'ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ మేళా'

● వ్యాపారులకు లైసెన్సులపై అవగాహన! ● 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 16వ రోజు కార్యక్రమం. ● ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లింపుపై అవగాహన. ● తడి, పొడి చెత్త వేరు చేయడంపై డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ సూచనలు.

గాజులరామారం, మార్చి 21, (వార్తాప్రభ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలో శనివారం (16వ రోజు) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆధ్వర్యంలో ఫుడ్ బిజినెస్ ఆపరేటర్ల కోసం 'ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ మేళా'ను ఏర్పాటు చేశారు.

నిబంధనల అమలుపై దిశానిర్దేశం ఈ సందర్భంగా ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు తప్పనిసరిగా ఫుడ్ లైసెన్స్ మరియు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అలాగే, నగర అభివృద్ధిలో భాగంగా ప్రాపర్టీ ట్యాక్స్‌ను క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. వ్యాపార ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం పాటించాలని, తడి మరియు పొడి చెత్తను వేరు చేయడానికి వేర్వేరు డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయాలని డీసీ ఆదేశించారు.

అధికారుల పర్యవేక్షణ ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిఖిల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్. స్వాతి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పవన్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, నిబంధనలు పాటించేలా వ్యాపారులను చైతన్యపరచడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ఎడిటోరియల్

ట్రంప్ ఎజెండా ఫాలో కాకుంటే పిరికోళ్లా?

సమాజంలో పేదోడి పరిస్థితి ఏమిటో.. ప్రపంచంలో పేద దేశం పరిస్థితి ఇంచుమించు ఒకేలా ఉంటుంది. అదే సమయంలో సంపన్నుడి తీరుకు తగ్గట్లే సంపన్న దేశాల వ్యవహారశైలి అలానే ఉంటుంది. సంపన్న దేశాల కూటమిగా నాటోను చెప్పాలి. ఇందులో మొత్తం 32 సభ్య దేశాలు ఉన్నాయి. అందులోని 29 దేశాలు సంపన్నమైనవి. మరో మూడు మాత్రం ఆర్థికంగా ఎదుగుతున్న దేశాలుగా చెప్పాలి. అంటే.. నాటోలో పేద దేశమే లేదు. అమెరికా వ్యవస్థాపక సభ్య దేశంగా 1949లో ప్రారంభమైన ఈ కూటమిలో తొలుత కేవలం 12 దేశాలు ఉండేవి. తర్వాతి కాలంలో సంపన్న దేశాల కూటమిగా చేరి.. అత్యంత బలంగా ఈ కూటమి మారింది. అలాంటి నాటో కూటమిని తాను చెప్పినట్లుగా చేయాలన్న ఒత్తిడిని తెస్తున్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్. అతడి తీరుకు అమెరికా సొంత ప్రజలు మాత్రమే కాదు నాటో దేశాలు సైతం సిద్ధంగా లేవు. తాజాగా ఇరాన్ – ఇజ్రాయల్, అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో తాను చెప్పినట్లు నాటో కూటమి వినాలన్నది ట్రంప్ ఆలోచన. అందుకు నాటో దేశాలు సానుకూలంగా స్పందించకపోవటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు నాటో దేశాలు కలిసి రావాలన్న ట్రంప్ పిలుపును ఆ దేశాలు లైట్ తీసుకున్నాయి. తనలాంటి పవర్ ఫుల్ అధినేత నాటో కూటమికి ఆర్డర్ వేసిన తర్వాత వారి నుంచి స్పందన రాకపోవటాన్ని ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా తన కసిని తీర్చుకునేలా.. నాటో కూటమిని పిరికివాళ్లుగా ఎద్దేవా చేయటం కనిపిస్తుంది. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు నాటో దేశాలు కలిసి రావాలని ట్రంప్ కోరినప్పటికీ.. అందుకు తగ్గట్లు ఏ దేశం స్పందించకపోటంతో ట్రంప్ కు ఎక్కడో కాలిందితాజాగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా లేకపోతే నాటో కేవలం ఒక కాగితం మీద పులి లాంటిదన్న ఆయన.. అణ్వాయుధ శక్తిగా మారుతున్న ఇరాన్ ను అడ్డుకునే పోరాటంలో పాల్గొనటానికి, సైనిక చర్యకు ముందుకు రాకపోవటాన్ని తప్పు పడుతూ.. 'పిరికివాళ్లు.. గుర్తు పెట్టుకుంటా' అంటూ తన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఇదంతా చూసినప్పుడు.. అమెరికా కాకుండా నాటో కూటమి మొత్తం ఏకమై.. ఒకటిగా నిలబడితే అమెరికా పరిస్థితి ఏమిటన్నది ట్రంప్ మర్చిపోతున్నట్లున్నారు. నిజమే.. ఆర్థికంగా.. ఆయుధపరంగా అమెరికా కంటే కొంత వెనుకబడి ఉన్నప్పటికీ.. నాటోను తక్కువగా అంచనా వేయలేం. ట్రంప్ లాంటి అధినేత తన ఎజెండాకు తగ్గట్లు ప్రపంచ దేశాలన్ని ఫాలో అవ్వాలంటే అసలు ఎందుకు ఫాలో కావాలి? ఒకవేళ.. ఏదైనా ఇష్యూ వస్తే.. అందరిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి పోరాడాలే కానీ.. ఇలా సందుల్లో గొందుల్లో అమెరికా చెప్పినట్లుగా విరుచుకుపడి తీరాల్సిన అవసరం ఏముంది? అన్నది ప్రశ్న. ట్రంప్ ఇష్టాయిష్టాలకు భిన్నంగా నిర్ణయాలు తీసుకునే దమ్ము ధైర్యం తమకు ఉందన్న విషయాన్ని నాటోలోని దేశాలు నిర్ణయం తీసుకోవాలి. ఇష్టారాజ్యంగా తమను అవమానించే ట్రంప్ లాంటోళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. మొత్తంగా చూస్తే.. తనను తాను ప్రపంచ పోలీసులుగా ఫీలయ్యే ట్రంప్ కు నాటో దేశాలు కాస్తంత షాకులు తరచూ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నాటో కూటమిలో ఉన్నది ట్రంప్ ఎజెండాను అమలు చేయటానికి కాదన్న మాటను ప్రపంచం మొత్తం వినేలా చెబితే సరి.

అన్నా క్యాంటీన్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విజయవాడ, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శనివారం రాత్రి విజయవాడలోని విద్యాధరపురం అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చిన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, క్యాంటీన్ సమయపాలన, ఆహార నాణ్యత, సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరా తీశారు.అనంతరం టోకెన్ కౌంటర్, ఆహార వడ్డింపు కేంద్రం, డైనింగ్ ప్రాంగణం, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే వ్యవస్థను పరిశీలించారు.క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని సిబ్బందిని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని సమయానికి అందించాలని స్పష్టం చేశారు.

కృష్ణాజిల్లా, గన్నవరం నియోజవర్గం ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మరియు జీవధ్వజ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న గన్నవరం నియోజవర్గ జనసేన నాయకులు డ ఆంధ్రప్రదేశ్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ **వార్తా ప్రభ, గన్నవరం**

యేమినేనికి ఉగాది పురస్కారం ... ఏపీఎంపీఏ నాయకుల హర్షం

విజయవాడ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,వార్తా ప్రభ చీఫ్ బ్యూరో యేమినేని వెంకటరమణ జర్నలిజంలో నిబద్ధతతో పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని, ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం చే ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు మీదుగా లభించిన "ఉత్తమ జర్నలిస్టు" అవార్డు మీడియా రంగానికి గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. నగరంలోని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో నగర అధ్యక్షుడు అనిల్ కుమార్ తాళ్లూరి ఆధ్వర్యంలో శనివారం పలువురు జర్నలిస్టులు ఆయనను దుస్సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఏపీఎంపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ, జర్నలిజంలో నిజాయితీ, బాధ్యతాయుత దృక్పథం ఎంతో ముఖ్యమని, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా, దావులూరు దయాకర్, , ఎం. శ్రీనివాసరావు, ప్రభాకర్. మల్లి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 వార్డులలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని కమిషనర్ ధ్యానచంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఒక కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారని శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన జంతు ప్రేమికులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నగర పౌరులు, అలా ఈ నలుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి వార్డులో నలుగురితో కూడిన ఈ కమిటీ వీధి కుక్కల నియంత్రణకు పని చేస్తుందని అన్నారు. ఆ వార్డులో వీధి కుక్కలకు సంబంధించిన సమస్యలను ఈ కమిటీలు పరిష్కరించేటట్టు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.నగర ప్రజలు వీధి కుక్కల సంబంధిత ఎటువంటి సమస్యలైనా ఈ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని , ఈ కమిటీ సభ్యులు ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని కమిషనర్ అన్నారు.

జీజీహెచ్‌లో కలెక్టర్ లక్ష్మీశ తనిఖీలు

- వైద్యసేవలతో పాటు యూత్ టైం బ్యాంకు సేవల పరిశీలన

విజయవాడ, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ శనివారం విజయవాడలోని న్యూ జీజీహెచ్‌ను సందర్శించి ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యూత్ టైం బ్యాంక్ సేవలను ఈరోజు పరిశీలించారు. ఈరోజు యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా నలంద డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ 31 మంది వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు ఆసుపత్రికి వచ్చిన రోగులకు సేవలు అందించారు. ఆసుపత్రిలోని ఓపీడీ కౌంటర్, క్యాజువాలిటీ వార్డు, ఫార్మసీ, ఎక్స్‌రే, జనరల్ సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, న్యూరో వార్డ్, మెయిన్ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్యసేవ తదితర ప్రాంతాల్లో టైం బ్యాంక్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా సేవలు అందించగా కలెక్టర్ లక్ష్మీశ సంతృప్తి వ్యక్తం చేశారు. యూత్ టైం బ్యాంక్ మొబైల్ యాప్‌ను పరిశీలించి వాలంటీర్, రోగి వివరాలు టైం బ్యాంకులో నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు అయిన వాలంటీర్లను కలెక్టర్ లక్ష్మీశ అభినందించారు.కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, నలంద కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కనకరాజు, ఆసుపత్రి అధికారులు, వాసవ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం... హోటళ్లకు ఇవ్వండి: రాష్ట్రాలకు కేంద్రం లేఖ

న్యూఢిల్లీ:వాణిజ్య సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య సిలిండర్లను అదనంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించడానికి చర్యలు చేపట్టిన కేంద్రం, ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ చర్యతో ఓవరాల్ కేటాయింపులు 50 శాతానికి చేరుకున్నట్టయింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ రాశారు.వాణిజ్య సిలిండర్లకు సంబంధించి హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీ ఆహార కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. ఆహార కేంద్రాలకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టర్ అయిన వాణిజ్య సంస్థలతో పాటు పీఎన్‌జీ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ అదనపు కేటాయింపులు వర్తిస్తాయని తెలిపింది.వలస కూలీలకు 5 కిలోల సిలిండర్లు అందజేయాలని, వాటిని సరఫరా చేస్తామని సూచించింది. ఎల్లుండి నుంచి సిలిండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్రం తెలిపింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని ఆదేశించింది.

తండ్రి గౌరవం కోసం ఒకరు.. ఆస్తుల కోసం మరొకరు!... సోమిరెడ్డి ఆసక్తికర విశ్లేషణ

అమరావతి మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)వైఎస్ కుటుంబంలో ముదిరిన ఆస్తుల తగాదాపై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కన్నతల్లి విజయమ్మే స్వయంగా అఫిడవిట్ విడుదల చేసి ఆవేదన వ్యక్తం చేయడం చూస్తుంటే, జగన్ తన స్వార్థం కోసం కుటుంబాన్ని ఎంతలా రోడ్డుపైకి ఈడ్చారో అర్థమవుతుందని ఆయన మండిపడ్డారు.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ వేల కోట్లు గడించారని, కానీ ఇప్పుడు అవే ఆస్తుల విషయంలో తల్లికి, చెల్లి షర్మిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తల్లికి వ్యతిరేకంగా తన సొంత మీడియా సంస్థల్లోనే కథనాలు రాయించిన ఘనత ఒక్క జగన్‌కే దక్కుతుందని, ఇది అత్యంత దారుణమని ఆయన విమర్శించారు. ఆస్తుల కోసం కన్నతల్లిని కూడా గౌరవించకుండా ఆమెను కోర్టుల చుట్టూ, మీడియా ముందుకు వచ్చేలా చేయడం వైఎస్సార్ ఆశయాలకే విరుద్ధమని సోమిరెడ్డి పేర్కొన్నారు.జగన్ తీరుకు భిన్నంగా నారా లోకేశ్ ప్రవర్తన ఉందని సోమిరెడ్డి కొనియాడారు. తండ్రి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టినప్పుడు, లోకేశ్ విశ్రమించకుండా పోరాడి మళ్ళీ ఆయన్ను ముఖ్యమంత్రి సీటులో కూర్చోబెట్టే వరకు శ్రమించారని గుర్తు చేశారు. ఒకవైపు జగన్ తన కుటుంబంలో ఆస్తుల కోసం చిచ్చులు పెడుతుంటే, లోకేశ్ మాత్రం తండ్రి గౌరవం కోసం, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని సోమిరెడ్డి విశ్లేషించారు.

నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం జర్నలిస్ట్ పూర్ణ చంద్రరావు

-ఏపీఎంపీ నాయకుల నివాళులు

విజయవాడ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి): ఎబిఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్ ఛానల్ ఏపీ బ్యూరో కేసంనేని పూర్ణచంద్ర రావు మృతిపై ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పూర్ణచంద్రరావు నిజాయితీ గల జర్నలిస్టు అని, వార్తల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, స్పష్టమైన వాయిస్, విశ్లేషణాత్మక దృక్పథం అందరికీ ఆదర్శమని అన్నారు. నగరంలోని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏపీఎంపీఏ నగర అధ్యక్షుడు అనిల్ కుమార్ తాళ్లూరి ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు పూర్ణచంద్రరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ, పూర్ణచంద్రరావు సహచరులతో ఆత్మీయంగా మెలగడం ఆయన ప్రత్యేకతని, మీడియా రంగానికి ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ మాట్లాడుతూ, పూర్ణచంద్రరావు నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవంతో జర్నలిజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని చెప్పారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శిగా నిలిచిన ఆయన మృతి మీడియా రంగానికి పెద్ద దెబ్బ అని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా, రాష్ట్ర సలహాదారు దావులూరు దయాకర్,నాయకులు ఎం. శ్రీనివాసరావు, ప్రభాకర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

ద్రవ్యోల్బణం పెరగొచ్చు. మోదీ సర్కార్‌కు దిశానిర్దేశం లేదని రాహుల్ విమర్శ

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు.'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు.సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవుతాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరిలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు.త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశం కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్లెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

ఇరాన్‌లోని నతాంజ్ అణుక్షేత్రంపై దాడిని ఖండించిన రష్యా

ఇరాన్‌లోని కీలకమైన నతాంజ్ అణు కేంద్రంపై జరిగిన దాడిని రష్యా తీవ్రంగా ఖండించింది. ఈ బాధ్యతారహిత చర్యలు మధ్యప్రాచ్యంలో పెను విపత్తుకు దారితీస్తాయని హెచ్చరించింది. ఇరాన్‌తో సన్నిహిత సంబంధాలు నెరుపుతున్న రష్యా ఈ స్థాయిలో స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రం లక్ష్యంగా శనివారం ఉదయం వైమానిక దాడులు జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. యురేనియం సంపన్నం చేసే ఈ కీలక కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఈ ఘటనపై రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా తీవ్రంగా స్పందించారు. "ఈ బాధ్యతారహిత చర్యలను అంతర్జాతీయ సమాజం వెంటనే ఖండించాలి. ఇవి మధ్యప్రాచ్యం అంతటా పెను విపత్తుకు దారితీసే ప్రమాదం ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు.అయితే, ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇజ్రాయెల్ ప్రకటించింది. మరోవైపు, ఈ విషయంపై అమెరికా సైన్యం ఇంకా స్పందించలేదు. దీనిపై వివరణ కోరగా సమాధానం రాలేదని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.నటాంజ్ అణు కేంద్రంపై గతంలోనూ అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ప్రస్తుత సంఘర్షణలోనూ, గత జూన్‌లోనూ ఈ కేంద్రం లక్ష్యంగా దాడులు జరిగాయి. తాజా దాడిపై ఇరాన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు ప్రారంభించింది. పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది

అన్నదాతలూ.. ఆందోళన వద్దు

- పంట నష్టానికి పరిహారం ద్వారా ప్రభుత్వం భరోసా
- కొనుగోలు కేంద్రాల ద్వారా కూడా మద్దతుకు చర్యలు
- జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన

విజయవాడ, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)అకాల వర్షాలు, గాలులు కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని.. జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం ద్వారా అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ భరోసా కల్పించారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సందర్శించి నష్టం వాటిల్లిన పంటలను పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. గంపలగూడెం మండలంలోని తునికిపాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఇక్కడ దాదాపు 116 హెక్టార్లలో ఈ పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనావేసినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. పంట సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మేడూరులో ఎన్‌టైమ్ మనీ (ఏటీఎం) విధానంలో పండిస్తున్న పంటలను పరిశీలించారు. రైతులకు ఏడాదిపాటు ఎప్పుడూ ఏదో ఒక రూపంలో పంటల ద్వారా ఆదాయం వచ్చే ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. దీనివల్ల పంటల వైవిధ్యంతో పాటు ఆదాయ స్థిరత్వం పెరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 50 సెంట్ల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో సాగుచేస్తున్న వరిపంటను కూడా పరిశీలించి సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులు, దిగుబడి పరిస్థితులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి దోహదపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వినగడప వద్ద కట్లేరుపై ఉన్న వంతెనను పరిశీలించారు. ఎ.కొండూరు మండలం చైతన్య నగర్ సమీపంలో ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డును రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ తదితరులతో సందర్శించారు. కంచికచర్ల మండలంలోని కీసర వద్ద అరటి తోటను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వివిధ పంటలకు సంబంధించి పారదర్శకంగా, జవాబుదారీతనంతో పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని.. తుది నివేదికల ఆధారంగా పరిహారం అందుతుందని, అన్నదాతలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చొరవచూపనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెసర, కంది వంటి పంటలకు కూడా మద్దతు ధర లభించేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, గంపలగూడెం వ్యవసాయ అధికారి వి.హరీష్, రైతు సమాఖ్యల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్ అధ్యక్షుడికి మరోసారి ప్రధాని మోదీ ఫోన్.. పశ్చిమాసియా యుద్ధంపై కీలక చర్చ

న్యూఢిల్లీ:పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం ఉగ్రరూపం దాల్చుతున్న తరుణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మరోసారి ఫోన్‌లో సంభాషించారు. శనివారం జరిగిన ఈ ఫోన్ కాల్‌లో మోదీ ఇరాన్ ప్రజలకు ఈద్, నౌరూజ్ (పర్షియన్ నూతన సంవత్సరం) పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు నేతలు ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై కీలక అంశాలను చర్చించుకున్నారు. ఇజ్రాయెల్, అమెరికాతో ఇరాన్ ఘర్షణ పూరిత వాతావరణంలో ఉన్న నేపథ్యంలో ఈ సంభాషణకు దౌత్యపరంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. “ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మాట్లాడాను. ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగల సమయం పశ్చిమాసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించాం” అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఇరువురు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ చర్చల సందర్భంగా, పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికే కాకుండా, ప్రపంచ సరఫరా గొలుసులకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి అయిన నౌకాయాన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా, హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన షిప్పింగ్ మార్గాలు ఎల్లప్పుడూ తెరిచి ఉండి, సురక్షితంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరుల భద్రత, సంక్షేమానికి ఇరాన్ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తమ పౌరుల భద్రతకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశాన్ని ఇది పరోక్షంగా తెలియజేసింది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతలను నెలకొల్పేందుకు భారత్ చేస్తున్న దౌత్య ప్రయత్నాల్లో ఇదొక ముఖ్యమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. వివాదాల పరిష్కారానికి చర్చలే సరైన మార్గమని భారత్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేసినట్లయింది.ఇదిలా ఉండగా, మార్చి 12న జరిగిన తొలి ఫోన్ సంభాషణలో కూడా ప్రధాని మోదీ పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల మరణాలు, మౌలిక సదుపాయాల విధ్వంసంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలన్నది భారత్ స్థిరమైన వైఖరి అని ఆయన స్పష్టం చేశారు.

గద్వాల సోమన్న కు ప్రభుత్వ రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం

కర్నూలు, మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్నను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం -2026 వరించింది.అనతి కాల వ్యవధిలో 94 పుస్తకాలు వ్రాసి ముద్రించి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకుని పలుపురు ప్రముఖులచే ప్రశంసలందుకున్నారు.శతాధిక గ్రంథకర్తకు అతి సమీపంలో ఉన్నారు.తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా బాలసాహిత్యంలో విశేష కృషికిగాను ఈ నెల 19వ తేదిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు గారు, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు మరియు విచ్చేసిన ప్రముఖుల చేతులు మీదుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం,విజయవాడలో ఈ ఉగాది పురస్కారం అందుకున్నారు.రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కార గ్రహీత బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి జాస్సన్,తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభినందించారు.,

కే.శే టేకుమూడి వెంకటరమణ కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 50 వేలు ఆర్థిక సహాయం

● టిడిపి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడిని కోల్పోయాం ● సంతాప సభలో ఘన నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ● వెంకటరమణ స్మరణ సభలో వాసంశెట్టి సత్యం భావోద్వేగం ● కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

రామచంద్రపురం :మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)నిబద్ధత, నిస్వార్థ సేవలకు మారుపేరుగా స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబానికి టిడిపి పార్టీ, మంత్రి సుభాష్ ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇటీవల కాలం చేసిన వేగాయమ్మపేట గ్రామ టిడిపి అధ్యక్షుడు టేకుమూడి వెంకటరమణ సంతాప సభలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లు పాల్గొన్నారు. కీర్తిశేషులు టేకుమూడి వెంకటరమణ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో నిబద్ధతతో పనిచేసిన ఒక నిజమైన కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా పార్టీ కోసం నిలబడి సేవలు అందించిన వ్యక్తి వెంకటరమణ అని కొనియాడారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, సేవాభావం అందరికీ ఆదర్శమని తెలిపారు.వెంకటరమణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా కల్పించారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా మంత్రి సుభాష్ ఇచ్చిన రూ.50,000 చెక్కును వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా వెంకటరమణ భార్య పిల్లలకు అందజేశారు. పిల్లల చదువులు, కుటుంబ ఆరోగ్యం కోసం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ వేగాయమ్మపేట గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తగా పనిచేసిన టేకుమూడి వెంకటరమణ మన మధ్య లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో వేధింపులు, కేసులు ఎదుర్కొని కూడా పార్టీ కోసం నిలబడ్డ గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, పి భద్రరావు, జానకి రామయ్య, గ్రామ పెద్దలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శక్తిగలవి అక్షరాలు

నేర్చుకో అక్షరాలు
మార్చుకో జీవితాలు
అజ్ఞానము తొలగితే
బాగుపడును కుటుంబాలు
విలువైనవి అక్షరాలు
నింగిలో నక్షత్రాలు
నింపుతాయి తేజస్సు
జీవితాల్లో ఉషస్సు
అక్షరాల వనంలో
విజ్ఞానపు వెలుగులో
మితిలేని ఆనందము
సిద్ధించును ఆశయము
నమ్మకానికి ప్రతీక
అనురాగాల మాలిక
ఘనమైన అక్షరాలు
అమూల్యమైన కానుక

-గద్వాల సోమన్న

గణితోపాధ్యాయుడు
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి: సజ్జనార్

హైదరాబాద్ మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతులను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా హెచ్చరించారు.“ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది. సైబర్ నేరగాళ్లు అందమైన యువకులు లేదా సినీ నటుల ఫోటోలను డీపీలుగా పెట్టుకుని నకిలీ ఖాతాలతో అమ్మాయిలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఆ మాయమాటలకు ఆకర్షితులై కొందరు ఆడపిల్లలు వారిని గుడ్డిగా నమ్మి తమ వ్యక్తిగత ఫోటోలను, వీడియోలను పంచుకుంటున్నారు” అని తెలిపారు.ఆ ఫోటోలను వారితో పంచుకోగానే ఆ అపరిచితులు రాక్షసులుగా మారిపోయి వాటిని అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వాటిని మార్ఫింగ్ చేసి డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పరువు పోతుందన్న భయంతో, ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక కొందరు అమ్మాయిలు అడిగినంత డబ్బులు ముట్టజెబుతూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక కొందరు తమ ఆత్మహత్య చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆడపిల్లలకు విజ్ఞప్తి ఒక్కటేనని, మీకు ఆన్‌లైన్‌లో ఇలాంటి సమస్య లేదా అన్యాయం ఎదురైతే అస్సలు భయపడవద్దని, ఆ సైబర్ నేరగాళ్ల బ్లాక్ మెయిలింగ్‌కు లొంగవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పాలని అన్నారు. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారని హామీ ఇచ్చారు.తల్లిదండ్రులు కూడా పిల్లలతో కాస్త సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేదానిపై గమనిస్తూ ఉండాలని సూచించారు.ఫేక్ ప్రొఫైల్స్, ఫేక్ నెంబర్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు పట్టుబడబోమని సైబర్ నేరగాళ్లు భ్రమల్లో ఉండవద్దని, మీరు ఎక్కడున్నా సరే పట్టుకొచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు నాయుడు ట్రేడ్ మార్క్ రహదారుల అభివృద్ధి

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదుకి ధన్యవాదాలు
- రెడ్డిగూడెం టిడిపి గ్రామ అధ్యక్షులు చాట్ల చందా.

ఎన్టీఆర్ జిల్లా,రెడ్డిగూడెం మార్చి 21(వార్తాప్రభ ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ట్రేడ్ మార్క్ రహదారుల అభివృద్ధి అని తెలుగుదేశం పార్టీ రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు చాట్ల చందా అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా అభివృద్ధి లో తనదైన ముద్ర వేసుకున్న నారా చంద్రబాబునాయుడు నవ్యాంధ్రప్రదేశ్ ను అతిత్వరగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి కోసం ఎక్కువ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. 2025 రెడ్డిగూడెం గ్రామానికి సిమెంటు రోడ్లు నిర్మాణం కోసం సుమారు గా కోటి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం మరలా 2026 లో కోటి ఇరవై లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందనీ, కనీవినీ ఎరుగని రీతిలో కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే సంపత్సర కాలంలో ఎక్కడ కూడా మట్టి రోడ్డు లేకుండా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు నాయకత్వంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లాది పోతరాజు, రెడ్డిగూడెం మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారెపోగు విజయకుమార్, ఎస్సీ సెల్ రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు మల్లాది జగదీశ్వరరావు, ఎస్సీ నాయకులు చాట్ల అచ్చియ్య, సగ్గర్తి దుర్గారావు, బండపల్లి శిఖామణి, చాపలమడుగు చంద్రం, పైడిమర్ల సుధాకర్, పల్లెపాం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం పార్కింగ్ తో నాకు సంబంధం లేదు- కొల్లి బాబి

దేవస్థానం అభివృద్ధిలో భాగమే పార్కింగ్ పాట ఆలయ చైర్మన్.

కైకలూరు మార్చి 21 (వార్తా ప్రభ) కైకలూరులోని శ్రీ కొల్లేటి పెద్దింట్లమ్మ దేవీస్థానం పార్కింగ్, అభివృద్ధి పనులపై వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ వ్యవహారంలో తన పేరును లాగుతూ దుష్ప్రచారం చేస్తున్నారని జనసేన నాయకుడు కొల్లి బాబి మండిపడ్డారు.ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ జల్లూరు వెంకన్న మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం---ప్రత్యేకంగా మహిళల కోసం---బాత్రూములు, వాష్‌రూమ్‌లు నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. స్థానికంగా కమిటీ ఏర్పాటు చేసి, 11 నెలల పాట ద్వారా వచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.అయితే ఈ వ్యవహారంలో తన పాత్ర ఉందంటూ జరుగుతున్న ప్రచారంపై కొల్లి బాబి తీవ్ర ఆగ్రహంతో స్పందించారు: “ఆలయ కమిటీలో నేను లేను... ఈ వ్యవహారంతో నాకు చుక్క కూడా సంబంధం లేదు... కావాలనే నన్ను లాగుతున్నారు” అని గట్టిగా తిప్పికొట్టారు. “నేను ఇక్కడ నివసించే వ్యక్తిని మాత్రమే... ఆలయ అంతర్గత వ్యవహారాల్లో మా జోక్యం ఎప్పుడూ ఉండదు... దాన్ని కూడా వక్రీకరించడం దురుద్దేశం” అని విమర్శించారు. “మా కుటుంబం ఎప్పుడూ ఆలయ అభివృద్ధికి ముందుంటుంది... కానీ మా పేరును రాజకీయాలకు వాడుకోవడం సహించం” అంటూ హెచ్చరించారు.“నాపై చేస్తున్న దుష్ప్రచారం పూర్తిగా అబద్ధం... దీని వెనుక రాజకీయ కుతంత్రం ఉంది” అని ఆరోపించారు.ఇక ప్రతిపక్షంపై మరింత ఘాటుగా విరుచుకుపడ్డారు: “రాజకీయంగా ఎదుర్కోలేక నిన్న ఏ ఎన్ బాబును... ఈరోజు నన్ను టార్గెట్ చేస్తున్నారు” అని ధ్వజమెత్తారు. “సంబంధం లేని విషయాల్లో ఇరికించడం, కాపు సామాజిక వర్గాన్ని టార్గెట్ చేయడం స్పష్టంగా కనిపిస్తోంది” అని ఆరోపించారు. “ఏదైనా ఉంటే ముందుకు వచ్చి మాట్లాడాలి... వెనుక నుంచి ఇలా దాడులు చేయడం బలహీనతకు నిదర్శనం” అని ఘాటుగా విమర్శించారు. “ఇలాంటి రాజకీయాలకు నేను భయపడను... అవసరమైతే బహిరంగంగా సమాధానం ఇస్తా” అంటూ సవాల్ విసిరారు.ఇక ఆలయ కమిటీ కూడా స్పందిస్తూ, భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను అడ్డుకునేలా దుష్ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేసింది. ఈ వివాదం కైకలూరులో పెద్ద రాజకీయ దుమారానికి దారితీస్తూ, స్థానికంగా హీట్ పెంచుతోంది.

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతికి రఘువీరారెడ్డి సంతాపం

కళ్యాణదుర్గం మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతి పట్ల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా, మడకశిరలో ఆయన నివాసానికి చేరుకున్న రఘువీరారెడ్డి శనివారం హనుమంతరాయ చౌదరి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత

కూకట్ పల్లి, మార్చ్ 21(వార్తాప్రభ):ఆల్విన్ కాలనీ శంశిగుడా ప్రాంతంలో గల ముస్లిం మైనారిటీ సోదరులను కలిసి ఈద్ ఉల్ పితర్ రంజాన్ ఈద్ ముబారక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ సోదరులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత పవిత్రంగా భావించే ఈ రంజాన్ నెల మొతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష నిర్వహిస్తూ వారి అల్లను వేడుకోవడం జరుతుంది.ఈ శుభసందర్భంలో రంజాన్ నెల పూర్తి చేసుకొని ఒకరిని ఒకరు కలుసుకొని ఈద్ ముబారక్ చెప్పుకోవడం అనవహితి కనుక నేను పలువురి మైనారిటీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

తలుపులు,టీవీ,నిచ్చెన,గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

-మల్లేష్ యాదవ్ ప్యానెల్ సభ్యులు

కూకట్‌పల్లి,మార్చి 21(వార్తాప్రభ):ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ అసోసియేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.శనివారం ప్రచారం చివరి రోజు కావడంతో మల్లేష్ యాదవ్ ప్యానల్ సభ్యులు ఇంటింటి ప్రచారం ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థులు కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ తలుపులు,టీవీ,నిచ్చెన గుర్తులపై తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మల్లేష్ యాదవ్ (తలుపులు గుర్తు), వెంకటేష్ (టీవీ గుర్తు), వీరేశ్ (నిచ్చెన గుర్తు)లకు మీ అమూల్యమైన ఓటు వేసి విజయం సాధింపజేయాలని విజ్ఞప్తి చేశారు.ఆదివారం (22-03-2026) జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకొని కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని ప్యానల్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు టీ.నర్సింలు,ఎర్రన్న, శంకర్ సింగ్, పరమేష్ గౌడ్,చంద్రయ్య, సంగారెడ్డి,జోగారావు, కాసిం, కామయ్య,పాల్గొనరావు,కుమార్, రవి,అశోక్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సౌదీపై ఇరాన్ క్షిపణి దాడుల్లో తెలంగాణ వ్యక్తి దుర్మరణం

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ జ్వాలలు ఓ తెలుగు వ్యక్తిని బలిగొన్నాయి. సౌదీ అరేబియాపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడుల కారణంగా తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన రవిగోపాల్ అనే వ్యక్తి మృతి చెందినట్టు భారత విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు మరణించిన భారతీయుల సంఖ్య ఆరుకు చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.మార్చి 18వ తేదీ రాత్రి సౌదీ రాజధాని రియాద్‌లోని కీలక లక్ష్యాలపై ఇరాన్ నాలుగు క్షిపణులను ప్రయోగించింది. అయితే సౌదీ గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని గాలిలోనే కూల్చివేశాయి. దురదృష్టవశాత్తూ, కూల్చివేసిన క్షిపణి శకలాలు రియాద్‌లోని ఒక ఆయిల్ రిఫైనరీ సమీపంలో పడ్డాయి. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న రవిగోపాల్‌పై ఈ శకలాలు పడటంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.రవిగోపాల్ మృతి సమాచారంతో ఆయన కుటుంబం ఇప్పుడు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. “18వ తేదీ రాత్రి 9.30 గంటలకు రవితో 20 నిమిషాల పాటు మాట్లాడాం. ఆ తర్వాత కాల్ కట్ అయ్యింది, అప్పటి నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది” అని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. రవికి భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. ఇంటికి ఆయనొక్కడే ఆధారం. ఇంటికి రవి ఒక్కడే ఆధారం. ఆయనకు భార్య, నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. రవి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేర్చాలని, అనాథలైన తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక పరిహారం అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు.మరోవైపు, విదేశాంగ శాఖ అధికారి అసీమ్ మహాజన్ మాట్లాడుతూ... మృతుడి కుటుంబంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉన్న భారతీయులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు!!

● గంగా-జమున తహజీబ్‌కు ప్రతీక ● ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి ● ముస్లిం సోదరులతో అలయ్-బలయ్ ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఫోర్ ఇంక్ లైన్ ఈద్గాలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథులుగా హాజరై, అక్కడ ప్రార్థనలు ముగించుకున్న ముస్లింలకు ఆత్మీయంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..... క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి రంజాన్ పండుగ ప్రతీక అని కొనియాడారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, సమాజ క్షేమం కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని, గంగా-జమున తహజీబ్ సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ.... పవిత్ర రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, పండుగ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా మున్సిపల్ యంత్రాంగం కృషి చేసిందని వివరించారు. ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన అలయ్-బలయ్ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని తమ స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొని నమాజ్ నిర్వహించారు. ఈ పండుగ వేళ నియోజకవర్గమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి!!

● కార్మికుల రక్షణే ధ్యేయం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం ● మౌలిక వసతుల కోసం డిమాండ్ ● భద్రతతో చెలగాటం వద్దు ● జీడీకే 1ఐ3 మేనేజర్‌కు సీఐటీయూ డిమాండ్

పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 21 (వార్తాప్రభ ప్రతినిధి)ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే 1ఐ3 ఇంక్లైన్ గని కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ....కార్మికుల కోసం తక్షణమే లాకర్ రూమ్‌లు నిర్మించాలని, కోల్ కట్టర్స్, సపోర్ట్‌మన్లకు అవసరమైన క్వాలిటీ డ్రిల్ బిట్స్, రాడ్స్, హ్యాండ్ గ్లౌజెస్, మాస్కులు, గగుల్స్ పంపిణీ చేయాలని కోరారు. సీనియర్ కార్మికుల సౌకర్యార్థం వెస్ట్రన్ టాయిలెట్లు నిర్మించి, వాష్ రూమ్‌లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు పారిశుధ్య కార్మికులను నియమించాలని, రక్షణ దృష్ట్యా సర్ఫార్లకు ఒకే డిప్టిక్ట్ కేటాయించాలని విన్నవించారు. మహిళా కార్మికులకు సాండ్ బంకర్ వద్దకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని, ఎస్ఏఎల్ వాహనాల్లో ఫైర్ ఎక్టింగ్యూషర్లు ఏర్పాటు చేసి మెయింటెనెన్స్ చూడాలని, 3సీమ్ లో త్రాగునీరు, వెంటిలేషన్ మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సర్వే సిబ్బందికి ప్రత్యేక గది కేటాయించాలని, 48వ లెవల్‌లో బైపాస్‌లో ఉన్న ట్రాన్స్‌విచ్‌ను రిమోట్ కంట్రోల్‌లోకి తీసుకురావాలని, ఆర్ఓ ప్లాంట్లు, ఫ్రిజ్‌ల నిర్వహణ నిత్యం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, తోట నరహరిరావు, శంకర్, శశికిరణ్, ఈదుల సాగర్, విప్రో, శ్రావణ్ కుమార్, దశరథ్ రెడ్డి, అజయ్, ప్రవీణ్, సాగర్, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పుట్‌పాత్‌ల ఆక్రమణదారులకు మున్సిపల్ అధికారుల అల్టిమేటం: ఖాళీ చేయకుంటే సామాగ్రి జప్తు!

● పాదచారుల భద్రత దృష్ట్యా గాజులరామారం మున్సిపల్ అధికారుల కఠిన నిర్ణయం. ● ఆడియో రికార్డింగ్‌ల ద్వారా దుకాణదారులకు ముందస్తు హెచ్చరికలు. ● ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఆక్రమణల తొలగింపునకు స్పెషల్ డ్రైవ్.

గాజులరామారం, మార్చి 21, (వార్తాప్రభ) : గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులు, పాదచారుల దారుల పై దుకాణదారులు జరిపిన ఆక్రమణలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. పాదచారులు నడిచే దారులను ఆక్రమించి సామాగ్రిని ఉంచడం వల్ల సామాన్యులు ప్రాణాపాయ స్థితిలో రోడ్లపై నడవాల్సి వస్తోందని, దీనివల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు గుర్తించారు.

ఆడియో హెచ్చరికల ద్వారా అవగాహన ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆదేశాల మేరకు, సర్కిల్ పరిధిలోని వ్యాపార సముదాయాల వద్ద ఆడియో రికార్డింగ్‌ల ద్వారా అధికారులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఫుట్‌పాత్‌లను, రహదారి మార్జిన్లను ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని కోరుతున్నారు. వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు, పాదచారులకు స్వేచ్ఛా మార్గాన్ని కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

బలవంతపు స్వాధీనానికి సిద్ధం అధికారుల సూచనలను ఖాతరు చేయకుండా ఆక్రమణలను కొనసాగించే దుకాణదారుల పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు మున్సిపల్ యంత్రాంగం హెచ్చరించింది. అక్రమంగా రోడ్లపై ఉంచిన వస్తువులను ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో వ్యాపారులందరూ మున్సిపల్ అధికారులకు సహకరించి, నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

దోర్నాల 'దెయ్యాల మలుపు' వద్ద ఇన్‌వర్టెడ్ మిర్రర్ ఏర్పాటు చేసిన పోలీసులు

శ్రీశైలం మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీశైలం వెళ్లే ఘాట్ రోడ్డులో అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా పేరుపడ్డ 'దెయ్యాల మలుపు' వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. దోర్నాలకు సమీపంలోని ఈ బ్లాక్‌స్పాట్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, దోర్నాల పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.యర్రగొండపాలెం సీఐ, దోర్నాల పోలీస్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో ఈ మలుపును పరిశీలించారు. ఈ మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి, వెంటనే నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, ఎదురుగా వచ్చే వాహనాలు డ్రైవర్లకు స్పష్టంగా కనిపించేలా ఒక 'ఇన్‌వర్టెడ్ మిర్రర్' (కుంభాకార దర్పణం) ను ఏర్పాటు చేశారు. ఈ అద్దం సహాయంతో డ్రైవర్లు ముందుగానే అప్రమత్తమై, ఎదురెదురుగా వాహనాలు ఢీకొనే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.ప్రజల ప్రాణ రక్షణకే తాము తొలి ప్రాధాన్యత ఇస్తామని పోలీసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఘాట్ రోడ్డులో ప్రమాదాలకు ఆస్కారమున్న ఇతర ప్రాంతాలను కూడా గుర్తించి, త్వరలోనే మరిన్ని భద్రతా చర్యలు చేపడతామని వెల్లడించారు. వాహనదారులు కూడా బాధ్యతగా వ్యవహరించి, వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అనుసరించి తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆస్తి పన్ను బకాయిదారులకు షాక్: గాజులరామారంలో భవనాల జప్తు!

● పన్ను చెల్లించని భవనాలను సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు. ● రంగంలోకి దిగిన టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు. ● తక్షణమే బకాయిలు చెల్లించాలని ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆదేశం.

గాజులరామారం, మార్చి 21, (వార్తాప్రభ) : గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లించకుండా మొండికేస్తున్న భవన యజమానులపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం సర్కిల్ వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టిన అధికారులు, భారీగా పన్ను బకాయిలు ఉన్న పలు భవనాలను జప్తు చేశారు.

క్షేత్రస్థాయిలో జప్తు చర్యలు ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ ఆదేశాల మేరకు టాక్స్ ఇన్స్పెక్టర్లు మరియు బిల్ కలెక్టర్లు బృందాలుగా విడిపోయి బకాయిలు ఉన్న ప్రాంతాల్లో పర్యటించారు. పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించని యజమానుల భవనాలను మున్సిపల్ నిబంధనల ప్రకారం జప్తు చేశారు. మార్చి నెలాఖరు సమీపిస్తుండటంతో పన్ను వసూళ్లలో వేగం పెంచినట్లు అధికారులు తెలిపారు.

తక్షణమే చెల్లించకుంటే కఠిన చర్యలు ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని భవన యజమానులు తమ ఆస్తి పన్ను బకాయిలను తక్షణమే చెల్లించి మున్సిపల్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం భవనాల జప్తుతో పాటు ఇతర కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీకి కాంగ్రెస్ బీ టీమ్.. రాహుల్‌పై కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శ

తిరువనంతపురం: కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, రాహుల్ బీజేపీకి 'బీ టీమ్' అని విమర్శించారు. మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశంలోని విపక్ష నేతలను అరెస్టు చేయడం, ప్రశ్నించేందుకు పిలిపించడం చేస్తున్నాయని, కానీ కేరళ సీఎంను మాత్రం ప్రశ్నించడం లేదని రాహుల్ ఇటీవల కేరళ పర్యటనలో వ్యాఖ్యానించారు. దీనిపైనే తాజాగా పినరయి విజయన్ స్పందించారు.కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతోందని కేరళ సీఎం విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక పర్యాయానికి కొమ్ముకాస్తూ, మెజారిటీ, మైనారిటీ కమ్యూనిటీ పేరుతో మత రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. మతతత్వం ఏ రూపంలో ఉన్నా దానిని సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ వ్యతిరేకిస్తుందని, మతతత్వ కార్యకలాపాల్లో పాల్గొనే ఏ గ్రూప్ మద్దతును తీసుకోదని స్పష్టం చేశారు.శబరిమల బంగారం చోరీ వివాదంపై అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిస్తూ, కేరళ హైకోర్టు పర్యవేక్షణలో విచారణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ భిన్నమైన వాదనలు చేస్తున్నప్పటికీ విచారణను ఎక్కడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం ఉన్నా ప్రభుత్వం విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. సీపీఎంపై విపక్షల ఆరోపణల ప్రభావం ఏప్రిల్ 19న జరిగే ఎన్నికలపై ఏమాత్రం ఉండదని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలపై మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యారంగంలో పెద్దఎత్తున మార్పులు చేశామని తెలిపారు. విద్యా సంస్థల ప్రమాణాలు అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉన్నాయని అన్నారు. వయనాడ్ పునరావాసంతో సహా అనేక అంశాల్లో ఆర్థిక సాయానికి కేంద్రం మొండిచేయి చూపించిందని విమర్శించారు. కేరళను కేంద్రం ఎంతగానో ఆదుకుందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యల్లో ఏమాత్రం నిజం లేదన్నారు.

వజ్రకరూరు లో ఈతకు వెళ్లి బాలుడి మృతి

వజ్రకరూరు మార్చి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం పీసీ కొత్తకోటలో విషాద కర సంఘటన చోటుచేసుకుంది. ఎనిమిదో తరగతి చదువుతున్న అరుణ్ (13) అనే బాలుడు స్నేహితులతో కలిసి బావిలో ఈతకు వెళ్ళాడు. ఈత కొడుతుండగా పూడికలో ఇరుక్కుపోయి నీటిలో మునిగిపోయాడు. స్థానికులు అతన్ని బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

తిరువూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు అడుగులు!

తిరువూరు,మార్చి 21 (వార్తాప్రభ) : నిరుద్యోగ యువతకు వరం: ఏ.కొండూరు మార్కెట్ యార్డులో నైపుణ్య శిక్షణ కేంద్రం? మార్కెట్ యార్డ్ గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్. చైతన్య నగర్ సమీపంలో నైపుణ్య కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు. తిరువూరులో స్కిల్ డెవలప్‌మెంట్ హబ్.. ఏ.కొండూరు మార్కెట్ యార్డును పరిశీలించిన కలెక్టర్ మరియు శావల దేవదత్తిరువూరు, మార్చి 21ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ ఏ.కొండూరు మండలంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (వూవీజ) యార్డును సందర్శించారు. చైతన్య నగర్ సమీపంలో ఉన్న ఈ మార్కెట్ యార్డ్ గోడౌన్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ ప్రాంతంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకుని, త్వరలోనే ఒక భారీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (నైపుణ్యాభివృద్ధి కేంద్రం) ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకుసూచించారు. మార్కెట్ యార్డులో ఖాళీగా ఉన్న గోడౌన్లు శిక్షణ తరగతులు నిర్వహించడానికి, ల్యాబ్‌ల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. గోడౌన్ల ప్రస్తుత పరిస్థితిని, మౌలిక సదుపాయాలను కలెక్టర్ సమీక్షించారు. శ్రీయువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా వివిధ విభాగాల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది మరియు స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే తిరువూరు పరిసర ప్రాంతాల్లోని వందలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ లభించి, కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ఏ కొండూరు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెంకన్న దర్శనానికి బారులు తీరిన భక్తకోటి...

గుడ్లవల్లేరు,మార్చి 21 (వార్తాప్రభ) : మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించు కునేందుకు శనివారం భారీసంఖ్యలో భక్తులు బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ అన్న సమారాధన జరిగిందని నిర్వహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

చింతా వెంకటేశ్వర రావు (బుల్లి) మృతి

- తెలుగుదేశం పార్టీ కీ తీరని లోటు.
- మాజీ మంత్రి నెట్టెం, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య

పెనుగంచిప్రోలు,మార్చి 21 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ చింతా వెంకటేశ్వరరావు (బుల్లి) శనివారం తెల్లవారుజామున అకాల మరణం చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మృతి వార్త పార్టీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, నియోజకవర్గ నాయకులతో కలిసి నవాబుపేట గ్రామంలోని బుల్లి నివాసానికి చేరుకుని, ఆయన భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నెట్టెం రఘురాం, శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య లు మాట్లాడుతూ, బుల్లి తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించిన అంకితభావ నాయకుడని, గ్రామాభివృద్ధి మరియు పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని భావోద్వేగంగా తెలిపారు.బుల్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల సీతారామయ్య జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు పోచంపల్లి సొసైటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు సెక్రెటరీ కొఠారి ప్రసాద్, మరియు నంబూరి వెంకటేశ్వరరావు, జామ ఆనందరావు,మరియు ఇతర నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు..

సేవాగుణంలోనే ఆమె జ్ఞాపకం.. ఆశ్రమ పిల్లలకు అన్నదానం

అనంత పురం/నార్పల,మార్చి 21 (వార్తాప్రభ) : మండల కేంద్రానికి చెందిన సాకే కృష్ణమూర్తి, కమలమ్మల కుమార్తె బుడగల ఉమాదేవి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏడాది క్రితం స్వర్గస్తురాలైన ఉమాదేవి జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు నార్పల మండల కేంద్రం సమీపంలోని సత్యసాయి ఆశ్రమంలో ఉంటున్న చిన్నారులకు ఒకరోజు అన్న వితరణ (అన్నదానం) కోసం రూ. 4,000 నగదును దివంగత ఉమాదేవి భర్త, రాష్ట్రపు జర్నలిస్ట్ బుడగల శ్రీనివాసులు, కుమారుడు అక్షయ్ సాగర్, కుమార్తె నిత్యశ్రీలు ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, అనాథ పిల్లలకు అండగా నిలవడమే ఉమాదేవికి ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆడంబరాలకు పోకుండా ఆమె స్మృతిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తోటి వారికి సాయం చేయడంలో ఉమాదేవి ఎప్పుడూ ముందుండేవారని, ఆమె ఆశయాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాకే రాజశేఖర్, కళావతి, తలారి కుమారి, శివ, హర్ష, లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

నందిగామ,మార్చి 21 (వార్తాప్రభ) : శనివారం స్థానిక ఈద్గా మైదానంలో పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు రంజాన్ ఈదుల్ ఫితర్ నమాజ్ ను అత్యంత భక్తిశ్రద్ధలతో చెల్లించారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు ప్రాంగణంలోని దర్గా షరీఫ్ లందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జగన్ మోహనరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పార్టీలకు అతీతంగా వై సి పీ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం.ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ శాఖ మార్కెట్ మాజీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్,మున్నా,గఫార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

కోడూరు,మార్చి 21 (వార్తాప్రభ) : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కోడూరు శివారు యర్రారెడ్డి పాలెం ఈద్గా నందు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలాలి ఈ పవిత్ర మాసంలో ఉపవాసం, నమాజ్, దానధర్మాలు పాటించడం ద్వారా ఆధ్యాత్మిక శాంతి పొందవచ్చని వారు తెలిపారు. అల్లాహ్ కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు. మస్జీద్ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించి, దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, దయ, సహనం పెంపొందించే పవిత్ర కాలమని మత పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల హర్షనీయం

– ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

పెడన,మార్చి 21 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పాటైనా నాటి నుంచి ఇప్పటివరకు చేపట్టిన ఉద్యోగ కల్పన చర్యలు, జాబ్ క్యాలెండర్ ప్రకటనపై ముఖ్యమైన వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అందించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఇప్పటికే కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని ఎమ్మెల్యే వెల్లడించారు.అదే విధంగా రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పలు కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని వివరించారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది కానుకగా రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో భారీ ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్ లో శాఖల వారీగా భారీ చోటు చేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ పోలీస్ శాఖకు పెద్దపీట వేసినట్లు ఆయన తెలిపారు.కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు గుర్తు చేశారు.

థాంక్యూ మినిస్టర్ లోకేష్ సార్

కాకినాడ,మార్చి 21 (వార్తాప్రభ) : కాకినాడ 2017లో అప్పటి ప్రభుత్వానికి చెల్లించిన రెండు లక్షల రూపాయలు నగదు తిరిగి కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ చొరవతో తిరిగి ఇవ్వడం జరిగిందని దీని సందర్భంగా క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ధన్యవాదాలు తెలుపుతుందని సిసిఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహాం అన్నారు.కాకినాడ దుమ్ముల పేటలో గల విక్టరీ రివైవల్ చర్చిలో ఈ సందర్భంగా థాంక్స్ గివింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రాక్షారామం సిబిఎం చర్చికి సంబంధించి 2017లో ప్రభుత్వానికి చెల్లించిన రెండు లక్షల రూపాయలు సొమ్మును ఆనాటి ప్రభుత్వం నాయకులు ఏ విధమైన సహాయ సహకారాలు అందించకపోగా కట్టిన సొమ్మును కూడా తిరిగి ఇవ్వకుండా జాప్యం చేశారు అని అన్నారు. దీంతో ఈ సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా గత ప్రభుత్వంలో చెల్లించిన 2 లక్షల నగదును తిరిగి ఇచ్చేందుకు నారా లోకేష్ మార్గదర్శకాలు జారీ చేయడంతో కూటమి ప్రభుత్వం ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు.దీనిపై తమకు చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కె మోజేష్ కుమార్, సెక్రటరీ ఎస్.ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ ఎస్. విజయ్ కుమార్, సుభాష్ ఇమ్మానుయేల్, ఏసుదాసు, రిచర్డ్, ఆనంద్,రాజ్ కుమార్ పి.సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

- ఉపవాస దీక్షలను విజయవంతంగా ముగించుకున్న ముస్లింలకు శుభాకాంక్షలు - రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి

గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) : నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలను విజయవంతంగా ముగించుకున్న ముస్లిం సోదరులకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు రంజాన్ పర్వదిన వేడుకల శుభాకాంక్షలను తెలిపారు. శనివారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మసీదుల్లో రంజాన్ ప్రార్థనల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక మియాఖాన్, నూర్, గుల్జార్ చౌక్, మసీద్- ఏ-మెహ్మమద్దీయ, షాహీ మసీద్, మల్లాయిపాలెంలోని మసీద్- ఏ-మెహ్మమద్దీయ, షాహి మసీద్, కొత్త మల్లాయిపాలేం, ఆటోనగర్‌లలోని మసీదుల్లో మత గురువులు పవిత్ర ఖురాన్ సందేశాన్ని ప్రవచించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినేనొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసం ప్రపంచంలోని ముస్లింలకు ఎంతో పవిత్రమైందన్నారు. నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు చేస్తు, జకాత్, ఫిత్రాల పేరుతో దానధర్మాలు చేసే ముస్లిం సోదరులు ప్రపంచవ్యాప్తంగా నేడు రంజాన్ వేడుకలను జరుపుకుంటు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలో పాల్గొనటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్, చెకూరు జగన్మోహన్రావు, షేక్ ఇబ్రహీం, షేక్ జానీ, షయ్యద్ గఫర్, సయ్యద్ జబిన్, సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ, రబ్బాని, ఎండి ఇర్ఫాన్, ఎండి.అలీ, సింగవరపు ప్రభాకరరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకులు చక్రపాణి విజయ కుమార్

హనుమాన్ జంక్షన్,మార్చి 21 (వార్తాప్రభ) : శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న ఈ రోజుల్లో ఏ ఐ టెక్నాలజీ (ఏఐ) తో దూసుకుపోతూ భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఫస్ట్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణరావు, గంటా శ్రీనివాస్,అంబళ్ళ వెంకట రంగారావు, మోగంటి వేంకటేశ్వరరావు (కొంద) వేల్పూరి రంగబాబు, గార్లపాటి రాజేశ్వరరావు,తవ్వా సురేష్ ,పింగళి జోజిబాబు కోలపల్లి మల్లేశ్వరరావు,,కొప్పుల మహేష్, వీర్ల జోజిబాబు,వల్లభనేని ప్రభాకరరావు,దాసరి కళ్యాణ్,లక్కపాముల అమృత రాజు తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శకులు చక్రపాణి విజయ కుమార్

హనుమాన్ జంక్షన్,మార్చి 21 (వార్తాప్రభ) : శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న ఈ రోజుల్లో ఏ ఐ టెక్నాలజీ సొంతం చేసుకున్న చక్రపాణి విజయకుమార్ అభినందనీయుడని సీనియర్ జర్నలిస్ట్, లయన్ తాడి రంగారావు అన్నారు. హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ & వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్,వైష్ణవి స్టూడియో అధినేత చక్రపాణి విజయకుమార్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి హనుమాన్ జంక్షన్ లో మిత్రులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాడి రంగారావు మాట్లాడుతూ విజయకుమార్ ప్రస్తుతం ట్రెండ్ లో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ (ఏ ఐ) తో దూసుకు పోతూ భావితరాలకు మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఫస్ట్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణరావు, గంటా శ్రీనివాస్,అంబళ్ళ వెంకట రంగారా వు, మోగంటి వేంకటేశ్వరరావు (కొంద) వేల్పూరి రంగబాబు, గార్లపాటి రాజేశ్వర రావు,తవ్వా సురేష్ ,పింగళి జోజిబాబు కోలపల్లి మల్లేశ్వరరావు, కొప్పుల మహేష్, వీర్ల జోజిబాబు,వల్లభనేని ప్రభాకరరావు,దాసరి కళ్యాణ్,లక్కపాముల అమృత రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్‌కె రంజాన్ తోఫా అందజేత

గుడివాడ,మార్చి 21 (వార్తాప్రభ) : పేద ముస్లిం సహోదరుల అనందంగా రంజాన్ పండుగను నిర్వహించుకోవడానికి తమ వంతు సహకరంగా రంజాన్ తోఫాను అందజేస్తున్నట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక ముబారక్ సెంటర్‌లో ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫాతో పాటు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా, పండ్లు, నూతన వస్త్రాలు అందిచడం అనం దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, కుంభం అయ్యప్ప, షేక్ మీరాషరీఫ్, బాజీ, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి వారి కళ్యాణ మహోత్సవ పోస్టర్లను ప్రారంభించిన హౌసింగ్ మినిస్టర్ కొలుసు పార్థసారథి

విస్సన్నపేట,మార్చి 21 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆంధ్ర భద్రాద్రిగా పిలవబడే చనుబండ శ్రీ శ్రీ శ్రీ కోదండరామస్వామి వారి (శ్రీరామనవమి) కళ్యాణ ఉత్సవ మహోత్సవ పోస్టర్ ను గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి విడుదల చేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఆర్.బి.ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు పట్టు వస్త్రాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. 17వ శతాబ్దం నాటి శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయం చనుబండ గ్రామంలో ఆంధ్ర భద్రాచలం గా పేరుగాంచటం నూజివీడు నియోజకవర్గం శాసన సభ్యునిగా నాకు సంతోషంగా ఉన్నది అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలకు రావలసిందిగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి మంత్రి పార్థసారథిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు, చెన్నారావు నారాయణ నరసింహారావు చాట్రాయి మండలం మాజీ ఎంపీపీ కందుల కృష్ణ, మోరంపూడి రమేష్ దుర్గారావు మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. 27వ తేదీ బుధవారం నుండి 30వ తేదీ సోమవారం వరకు అయోధ్య నగరాధీశులు శ్రీ దశరథ మహారాజు తనయులు శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి వారికి మిథిలా నగర నగరాధిసులు శ్రీ జనక మహారాజు పుత్రిక సీతాదేవి అమ్మవారికినీ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ చెన్నారెడ్డి తెలియజేశారు. శ్రీ స్వామివారి తిరు కళ్యాణం 27వ తేదీ శుక్రవారం ఉదయం 12:35 నిమిషాలకు జరగనున్నట్లు చెప్పారు. స్వస్తిశ్రీ చంద్రమనేనా శ్రీ పరాభవనామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి నుండి క్షేత్ర శుద్ధ ద్వాదశి వరకు అనగా బి 25 నుండి 30 వ తేదీ వరకు శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఖమ్మం వాస్తవ్యులు శ్రీమాన్ యతిరాజా నచ్చికేతనాచార్యులు ఆధ్వర్యంలో దీక్షతో కళ్యాణ మండపము నందు శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగును అని భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

స్పెషల్ ఎంక్వయిరీ చేసి నిజం తేల్చండి..

● జిల్లా పోలీస్ అధికారికి ఆదేశించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

నూజివీడు/ఏలూరు,మార్చి 21 (వార్తాప్రభ) : చాట్రాయి మండలం చాట్రాయి గ్రామంలో ఇటీవల మరణించిన అంబటి దీపు అనుదీప్ వర్షిత్ మరణం పై అనేక అనుమానాలు రేకెత్తడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇచ్చిన పార్థసారథి. దీపు రెండు రోజుల క్రితం అనుమానస్పద మరణంతో ఇటు పోలీసు శాఖ మరియు కొంతమంది వ్యక్తులు నాయకులతో అనుమానం తలెత్తుతున్న అంబటి దీపు కుటుంబ సభ్యులను పేరు పేరునా పరామర్శించి మీకు నచ్చిన అధికారి మీరు మెచ్చిన అధికారి ఎవరైనా ఉంటే మీకు నచ్చిన విధంగా ఎంక్వయిరీ వేస్తానని హామీ ఇచ్చిన మంత్రి. తల్లిదండ్రుల ఆవేదన అర్థం చేసుకున్న మంత్రివర్యులు ఏలూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారితో మాట్లాడి స్పెషల్ ఎంక్వయిరీ వేయమని ఆదేశించారు. నూజివీడు నియోజవర్గ పోలీస్ వారు కాకుండా ఇతర ప్రాంత పోలీసు అధికారులను ఎంక్వయిరీ వేసి సమగ్ర నివేదిక సమర్పించాలని నిజం నిగ్గు తేల్చాలని, తల్లిదండ్రుల యొక్క అనుమానాన్ని తీర్చాలని సిసి ఫుటేజ్ మరియు చెరువుగట్టు పరిసర ప్రాంతాలు గ్రామంలో ప్రధాన రహదారులు ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ మొత్తం పరిశీలించి నిజం తేల్చాలని జిల్లా పోలీస్ అధికారికి ఆదేశించిన మంత్రివర్యులు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ బంధుప్రీతి కులప్రీతి ప్రాంతీయ ప్రీతి రాజకీయ ప్రీతికి తావు లేకుండా అన్నిటికీ అతీతంగా న్యాయం జరిగేటట్లు మీకు అన్ని విధాల న్యాయం చేస్తానని ధర్మాన్ని గెలిపిస్తానని, ఈ విషయంలో మీకు అన్యాయం జరిగినట్లు తేలే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మంత్రివర్యులు మాట ఇచ్చారు. మంత్రి వెంట పోలీస్ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహ్రెయిన్ నుంచి సురక్షితంగా 50 మంది పాస్టర్స్ రాక

● మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలిపిన సిసిఏపీ

కాకినాడ,మార్చి 21 (వార్తాప్రభ) : బెహ్రాయిన్‌లో యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన 50 మంది పాస్టర్లను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చూపిన చొరవ అభినందనీయమని క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మోసా అబ్రహాం పేర్కొన్నారు. శనివారం క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కాకినాడ దుమ్ములపేటలో గల విక్టరీ రివైవల్ చర్చిలో కృతజ్ఞతలు సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజా సంక్షేమానికి కృషి జరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కె. మోజేష్ కుమార్, సెక్రటరీ ఎస్.ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీ ఎస్. విజయ్ కుమార్, సుభాష్ ఇమ్మానుయేల్, ఏసుదాసు, రిచర్డ్ ,ఆనంద్,రాజ్ కుమార్ పి.సల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాలినడకతో భద్రాచలం రామయ్య దర్శనం...

● పెడన లో స్వాగతం పలికిన హిందూ చైతన్య వేదిక

పెడన,మార్చి 21 (వార్తాప్రభ) : బందరు మండలం చిన్నాపురం గొల్లపాలెం నెలకుర్రు గ్రామాల నుండి భద్రాచలం శ్రీ రామమూర్తిని దర్శించుకోవడానికి కాలినడకన రామ భక్తులు పాదయాత్ర చేస్తున్నారు ఈ పాదయాత్ర శనివారం సాయంత్రం పెడన మీదగా వెళ్లడంతో పెడన బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం దగ్గర హిందూ చైతన్య వేదిక సభ్యులు కోటేశ్వరావు హరిబాబు తదితరులు వారికి స్వాగతం పలికి భగవద్వజలను అందివ్వడం జరిగింది యాత్ర సుమారుగా 10 సంవత్సరాల నుంచి వారు కాలినడకన శ్రీ రాములవారిని దర్శించుకుంటున్నామని ఈ పాదయాత్ర 5 రోజులు పడుతుందని భక్తులు తెలియజేసారు

చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరు అందించడమే లక్ష్యం

-ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్....

కృత్తివెన్ను,మార్చి 21 (వార్తాప్రభ) : చిట్ట చివరి భూములకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామం నుండి బంటుమిల్లి మండలం మల్లేశ్వరం వరకు పంట కాలువ 60.00 లక్షల వ్యయంతో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పెడన నియోజకవర్గం కాలువలలో తట్టెడు మట్టి ఎత్తిన పాపాన పోలేదు పెడన నియోజకవర్గంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలోని పంట కాలువలు డ్రైన్లు పూడిక తీసి రైతులకు అవసరమైన నీరు అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల టిడిపి అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు, కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్నా, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓడుగు తులసిరావు మండల ప్రధాన కార్యదర్శి యాదంరెడ్డి కొండ డి సి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, వైస్ డిసి బొర్రా ఏడుకొండలు ఆలయ చైర్మన్ చేకూరి వెంకట్రావు బస్వాని బంగార్రాజు కూనసాని శ్రీనివాసరావు బొడ్డు ఏసుబాబు తిరుమని ఏసుబాబు, పులగం సుబ్రహ్మణ్యం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

మంతెన రవీంద్ర పండు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

నూజివీడు,మార్చి 21 (వార్తాప్రభ) : నూజివీడు మండలం హనుమంతుని గూడెం గ్రామానికి చెందిన ఎమ్, రవీంద్ర రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక గాయానికి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పిల్లలను పేరు పేరునా పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటానని భరోష ఇచ్చిన మంత్రివర్యులు. కుటుంబాన్ని అన్ని విధాలుగా అండ దండలుగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇచ్చి ఓదార్చిన మంత్రివర్యులు. పండు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా సుదీర్ఘ కాలం పని చేసి పార్టీకి పలు సేవలు చేశారని పార్టీ ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీకి విధేయుడుగా ఉండి పార్టీకి ఎనలేని సేవలు చేశారని, అలాంటి కుటుంబ సభ్యులను ఆదుకుంటానని మంత్రివర్యులు అన్నారు. కుటుంబ సభ్యులకు పండు మట్టి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయం చేసిన మంత్రి. ఈయన వెంట కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

దాతల ఆశయాలు కొన సాగించేందుకుకూటమి ప్రభుత్వం కృషి

-కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ,మార్చి 21 (వార్తాప్రభ) : దాతల ఆశయాలు కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. శనివారం స్థానిక పెద్ద మార్కెట్ సమీపంలోని బంగారు చిన శోభనాద్రి సత్రం 102 వ వ్యవస్థాపక దినోత్సవం, నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరం లో పిఠాపురం మహారాజా, సత్య లింగ నాయకర్ తో పాటు ఎందరో మహానుభావులు పేదల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ మాట్లాడుతూ బాట సారులు, విద్యార్థుల కోసం సత్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు.. అదే విధంగా సత్రం ఏర్పాటు చేయడమే కాకుండా దానిని నిరంతరం కోన సాగించే విధంగా 63 ఎకరాలు పొలం దానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం 1000 మంది పేదలకు దుప్పట్లు అందజేశారు.అదేవిధంగా వారందరికీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో సత్రం కమిటీ చైర్మన్ ఆట్ల సత్యనారాయణ, కార్య నిర్వహణాధికారి సీహెచ్వీ భాస్కర్ రెడ్డి , జిల్లా దేవాదాయ శాఖ అధికారి కనపర్తి నాగేశ్వరరావు, తనిఖీ దారు వడ్డి ఫణీంద్ర కుమార్ జనసేన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి తలటం సత్య, టీ డీ పి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బాలా త్రిపురసుందరి దేవాలయం కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ , సివిల్ సప్లయి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాల కొండయ్య, పెండెం శ్రీదేవి , బంగారు మోహన్ తదితరులు పాల్గొన్నారు.చైర్మన్గా ఆట్ల సత్యనారాయణ ధర్మకర్తలుగా మల్లాడి వీరవేణి, విసంశెట్టి వరలక్ష్మి, కందవల్లి సంతోష్ కుమార్, కప్పగంతుల సాయిరాం శర్మ, బండారు అప్పారావు, పసగడుగుల రత్న మాణిక్యం, గ్రంధి రమణమ్మ, తాడి గోపాలకృష్ణ, కుమ్మరగుంట్ల విశాలక్షిలు కొండబాబు సుదీర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

మహిళల ఆస్తి హక్కులపై అన్యాయం అంగీకరించం

● డాక్టర్ సునీతకు మహిళా లోకం, ప్రజాస్వామ్య వాదులు అండగా నిలవాలి ● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,మార్చి 21 (వార్తాప్రభ) : శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్ర స్థాయిలో ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు తొంగినాల సౌమ్య విమర్శలు గుప్పించారు. ఇది ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, మహిళల ఆస్తి హక్కులు, గౌరవం, భద్రతలకు సంబంధించిన ప్రధాన అంశమని ఆమె పేర్కొన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని భారీ స్థాయిలో ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జగన్, చట్ట ప్రకారం తన తల్లి, చెల్లికి రావలసిన హక్కులను ఎందుకు కల్పించడంలేదని తంగిరాల సౌమ్య ప్రశ్నించారు. తమ ఆస్తి హక్కులకు రక్షణ ఉండాలంటే మహిళా లోకం జగన్‌ను నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిని, చెల్లిని గౌరవించే భారతీయ సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆమె పేర్కొన్నారు. ధన దురాశకు లోనైన జగన్ లాంటి నాయకుడికి రాజకీయాల్లో కొనసాగేందుకు అర్హత ఉందా లేదా అన్నది ప్రజలే ఆలోచించాలని ఆమె అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా, వ్యక్తిగత కేసులు, అక్రమ ఆస్తుల పరిరక్షణ కోసం వినియోగించుకున్న చరిత్ర జగన్‌దేనని ఆరోపించారు. 2004 సంవత్సరంలో తన ఆస్తులు రూ. 1.74 కోట్లు మాత్రమేనని జగన్ ఆదాయపు పన్ను శాఖకు వెల్లడించారని, అనంతరం తక్కువ కాలంలోనే లక్షల కోట్ల ఆస్తులకు అధిపతిగా ఎలా మారారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని తంగిరాల సౌమ్య అన్నారు.తన పాలనలో భూమి, ఇసుక, మద్యం, గనులు, గంజాయి, డ్రగ్స్ మాఫియాల ద్వారా రాష్ట్రాన్ని దోపిడీ పాలన వైపు నెట్టారని ఆరోపించారు.మద్యం వ్యవహారాలపై కూడా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క మద్యం కుంభకోణంలోనే వేల కోట్ల అక్రమార్జన జరిగిందని, విషపూరిత మద్యం కారణంగా వేలాది కుటుంబాలు నష్టపోయాయని, అనేక మహిళల మాంగల్యాలు మంటగలిశాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నేపథ్యంలోనూ ఆమె పలు ప్రశ్నలు లేవనెత్తారు. చెల్లికన్నా అవినాష్ రెడ్డి ఎందుకు ఎక్కువ అయ్యాడని, రక్తపు మడుగును శుభ్రం చేయించి సాక్ష్యాధారాలను ఎందుకు ధ్వంసం చేయించారని ప్రశ్నించారు. సాక్ష్యాధారాల ధ్వంసం తీవ్ర నేరమని తెలిసినా ఎందుకు మౌనం వహించారని నిలదీశారు. అవినాష్ రెడ్డిని రక్షించకపోతే తాడేపల్లి ప్యాలెస్ ఫోన్ల గుట్టు రట్టు అవుతుందనే భయమా అని ఆమె సందేహం వ్యక్తం చేశారు. కుల, మత, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టి కుట్రపూరిత వాదనలతో ప్రజలను మోసం చేయడం ఎప్పటికీ సాధ్యం కాదని హెచ్చరించారు.హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా, శాంతియుత పులివెందుల కోసం డాక్టర్ సునీత ఒంటరిగా ధైర్యంగా న్యాయపోరాటం చేస్తున్నారని, ఆమెకు మహిళా లోకం, ప్రజాస్వామ్యవాదులు, న్యాయాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. బాధిత మహిళలకు అండగా నిలిచిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే ఉందని పేర్కొంటూ, రాష్ట్రంలో ప్రజల ధన, మాన, ప్రాణాలు, ఆస్తి హక్కులను కాపాడుకోవాలంటే నేరస్థులను చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ, మహిళల గౌరవం, చట్టపరమైన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు.

వైసీపీ నేతలు బోడే పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

కంకిపాడు, పెనమలూరు,మార్చి 21 (వార్తాప్రభ) : నిత్యం ప్రజల్లో ఉండి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు అమ్మవారి గుడి డైరెక్టర్ వెలగపూడి శంకర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ తెలిపారు. కంకిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో, రామలింగేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన సంఘటనలపై ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పై వైసీపీ నేత చక్రవర్తి చేసిన అసత్య ఆరోపణల పై తెదేపా కూటమి నేతలు మండిపడ్డారు. రామలింగేశ్వరస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపులలో అవకతవకలపై అనుమానాలు ఉన్నాయన్న, విచారణ చేయాలని పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, పూర్తి స్థాయిలో విచారణ చేసిన అధికారులు, ఆలయ ఈవో మరియు కొంతమంది సిబ్బంది అవకతవకలకు పాల్పడినట్లుగా నిర్ధారించి సస్పెండ్ చేయడంతో పాటు, కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వంకు ప్రజల పట్ల, ఆలయాల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమని, వెలగపూడి శంకర్ బాబు స్పష్టం చేశారు. వైసీపీ నేత చక్రవర్తి, పెనమలూరు నియోజకపర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పై ఉద్దేశ్యపూర్వకంగా అసత్య ప్రచారాలు చేయడం తగదని కొండ ప్రవీణ్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కళ్ళుతెరిచి చూడాలని, ప్రజలకు మేలు జరిగేలా పోరాటం చేయాలే గానీ బురద రాజకీయాలు చేస్తే, ప్రజల్లో తిరగలేవని నియోజవర్గ బిసి సెల్ అధ్యక్షులు సంఘపు రంగారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి భక్తుల కామేశ్వరరావు, కంకిపాడు తెదేపా గ్రామ మండల అధ్యక్షులు నాగేశ్వర రావు, మండల టిడిపి అధ్యక్షులు జంపని వెంకటేశ్వరరావు, బిసి సెల్ మండల అధ్యక్షులు బొర్రా వెంకట్, టిడిపి నాయకులు వణుకూరు విక్రమ్, కాసిపోగు శివయ్య, నాదెళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

● రంజాన్ ముందే తమ సొంత నగదుతో సుమారు. రూ.15 లక్షలతో రంజాన్ కానుకలు అందజేసిన

రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి

నూజివీడు/ఏలూరు,మార్చి 21 (వార్తాప్రభ) : నూజివీడు పట్టణంలో రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక పార్థనలు చేసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ప్రేమతో ఆలింగనం చేసిన మంత్రి వర్యులు. అనంతరం పేద ముస్లిం సోదరులకు దాన ధర్మాలు చేసిన మంత్రివర్యులు. అభివృద్ధే ఆయన అజెండా. సంక్షేమమే ఆయన లక్ష్యం. పేద ప్రజలకు అన్ని వేళలా సాయం చేసి అదుకోవడమే ఆయనకు సంతోషం ఆయనే రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి.తమ సొంత నగదు వెచ్చించి నూజివీడు పట్టణంలో నూజివీడు నియోజకవర్గములోని ముస్లిం సోదరులకు రంజాన్ రెండు రోజుల ముందే రంజాన్ పర్వదిన సందర్భంగా సుమారు. రూ.15 లక్షల వెచ్చించి 15వందల మంది ముస్లిం సోదరులకు కానుకగా నూతన వస్త్రాలను అందించి ముస్లిం సోదరులకు ముందే రంజాన్ పండుగ సంతోషాన్ని నింపిన మంత్రివర్యులు. మాట్లాడుతూ సాంప్రదాయలతో కూడిన రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు చిరు కానుక అందించడం తమ మనసుకి ఎంతో ఆనందాన్ని కలగజేసింది అని, శాంతి, సహనం, పరమత సహనం, క్రమశిక్షణ, తనపై తనకు నియంత్రణ ఉపవాసం ఉండడం వలన సంక్రమిస్తాయని అది కేవలం ముస్లిం సోదరులకు మాత్రమే ప్రత్యేకం అని తెలియజేశారు.ప్రేమ, త్యాగం,సహనం సాటి మనిషికి సహాయం చేయడం సాటి మనిషిని ఆపదలో ఆదుకోవడంలో ముస్లిం సోదరులు వారికి వారే సాటి అని అన్నారు. అంతిమ దైవ గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని ప్రతి ముస్లిం సోదరులు తన సంపాదనలో రెండున్నర శాతాన్ని పేదలకు పంచడం ద్వారా పేదవారు గొప్పవారు అని తారతమ్యం లేకుండా అందరూ కలిసి పండగని ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. ముస్లిం సోదరుల అభివృద్ధి కి సుమారు. రూ.180 కోట్లు ఇప్పటికే ఇచ్చామన్నారు. వచ్చే బక్రీద్ కల్లా ఈద్గా పూర్తి చేసి ముస్లిం సోదరులకు అందిస్తామన్నారు. ముస్లిం సోదరుల హజ్ యాత్రకు. రూ.100కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. త్వరలో సాదీ ఖాన పూర్తి చేసి సుందరంగా తయారు చేసి సర్వ హంగులతో తీర్చిదిద్ది ముస్లిం సోదరుల కళ్ళలో ఆనందం నింపుతానని అన్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం సోదరులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కడప, విజయవాడ దర్గాను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ నియమించిన షేక్ నిజాముద్దీన్ మరియు పది మంది సభ్యులతో కూడిన కమిటీ చాలా బాగా పనిచేస్తుందని వారు చాలా తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపించారని కొని ఆడారు. కూటమి ప్రభుత్వంలో ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులకు పెద్ద పీఠ వేసిందన్నారు. ఆనాడు అబ్దుల్ కలామ్ ని రాష్ట్ర పతిని చేయడంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాత్ర మరువలేనిది తెలియజేసారు. మరియు షరీఫ్ గారిని శాసన మండలి చైర్మన్ చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులను అన్ని రకాలుగా రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చి హక్కును చేర్చుకొన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ముస్లిం సోదరులు పవిత్రస్థలం అయిన మక్కా సందర్శించడానికి ప్రభుత్వం ఆర్థికంగా తమ సహాయ సహకారం అందిస్తుందని వతెలియజేశారు.ఈ కార్యక్రమంలో, కూటమి నాయకులు ముస్లీమ్ మత పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188